గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 242, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 10 - అక్టోబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు



హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

ఒంటరిగా బరిలోకి దిగి చతికిలబడింది.

ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు.

ఢిల్లీ: హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఒంటరిగా బరిలోకి దిగి చతికిలబడింది. ఈ క్రమంలో మిగతా 2లో

## మోదీజీ.. యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నాం



ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతుంది.

ఈ ఘర్షణలు ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది.

ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతుంది. ఈ ఘర్షణలు ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది. ఈక్రమంలో ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముంగించాలనే పిలుపునకు భారత ప్రధాని నరేంద్ర మోదీ మద్దతు ఇస్తారని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఓ మీడియా సంస్థకు మిగతా 2లో

## ఇదీ చంద్రబాబు మార్క్ పాలన



- కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదన్న విజయసాయిరెడ్డి
- రూ. 400 కోట్లు ఇస్తున్నట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్న సాయిరెడ్డి
- జీవో విడుదలైనా.. నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విమర్శ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు.

## పూర్వ వైభవం కోసం..



- తెలంగాణలో పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్!
- 2028 ఎన్నికల్లో పోటీ చేసే దిశగా అడుగులు
- అవసరమైతే బల్దియా ఎన్నికల్లో పోటీ చేయాలని ఎత్తుగడ
- కూటమి కట్టనున్న బిజెపి, టిడిపి, జనసేన
- తాజాగా టిడిపి అధినేతను కలిసిన బిఆర్ఎస్ నేతలు
- టిడిపి గూటికి తిరిగి వస్తున్న పాత నేతలు



అమరావతి: తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై టిడిపి అధినేత చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ప్రత్యేక పరిస్థితుల్లో గతంలో పార్టీని వీడిన నేతలను తిరిగి టిడిపి గూటికి రప్పించేందుకు ఆయన వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది. 2024 ఏపీ ఎన్నికల అనంతరం చంద్రబాబు తెలంగాణపై దృష్టి సారించారు. ఆ మేరకు పలు సందర్భాలలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ రాష్ట్ర టిడిపి నేతలతో సమావేశమయ్యారు. సమయం లభించిన ప్రతిసారి అక్కడికి వెళుతూ వారితో భేటీ అవుతున్నారు. తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వ వైభవం తెచ్చేందుకు తనదైన వ్యూహాలను అమలు చేయడంపై టిడిపి అధినేత దృష్టి పెట్టారని స్పష్టమవుతుంది. ఏపీలో జరిగిన 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడ్డాయి. ఆ ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది.

## ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే

మంత్రి పొన్నం కీలక నిర్ణయం.. రవాణాశాఖలో ఆ మార్పులు
మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు.
ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు.



హైదరాబాద్, : రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, మిగతా 2లో

## ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు



- వరద బాధితులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం చంద్రబాబు పరిహారం అందించారని తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.
- వైకాపా ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఐదారు రెట్లు అదనంగా ప్రయోజనం కల్పించామని చెప్పారు.

అమరావతి: వరద బాధితులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం చంద్రబాబు పరిహారం అందించారని తెదేపా అధికార ప్రతినిధి

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

సీఎం నాయబ్‌సింగ్ సైనీకి ప్రధాని మోడీ అభినందనలు

2024 పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో మొదటి సారి జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ బీజేపీకీ వ్యతిరేకంగా వచ్చినప్పటికి ఓట్ల లెక్కింపుతో హర్యానా రాష్ట్ర ప్రజల నిర్ణయం బహిర్గతమైంది



2024 పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో మొదటి సారి జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## తొలిసారి అసెంబ్లీకి

### జులానా నుంచి మాజీ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గెలుపు

6 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచిన వినేశ్ ఫొగాట్

ప్రారంభంలో ఆధిక్యత ప్రదర్శించిన బీజేపీ అభ్యర్థి

ఏడో రౌండ్ నుంచి ఆధిక్యంలోకి వచ్చిన ఫొగాట్



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ రెజ్లర్ మిగతా 2లో

కన్వీనర్ కోటాలో ఆ ర్యాంకులకు ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే తొలిసారి..

## ఆ ఘనత కేసీఆర్‌దే



- వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్‌గా చేసిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.
- నీట్‌లో 3 లక్షలకు పైగా ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు.

హైదరాబాద్: వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్‌గా చేసిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.

## దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే

ఆ రైతును నేనూ కలిశాను... నాపై కేసు పెడతారా డీజీపీ గారూ?

మూసీ లెక్కలు చెప్పేందుకే ఢిల్లీకి రేవంత్

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, కేసీఆర్‌ను పొగిడిన నల్గొండ జిల్లా రైతు

చిరుద్యోగుల చేతిలో డబ్బుల్లేక సరుకు కొనలేకపోతున్నారన్న కేటీఆర్

ఔట్ సోర్సింగ్ మొదలు గెస్ట్ లెక్చరర్స్ వరకు ఎవరికీ జీతాల్లేవన్న కేటీఆర్

ఒకటో తేదీనే జీతాలు ఇస్తామన్న మాటలు ఎక్కడకు పోయాయని ప్రశ్న



దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులేనంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఉద్యోగులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కేటీఆర్ పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన దసరా దగ్గరకు వచ్చినప్పటికీ ఉద్యోగుల చేతిలో డబ్బులు లేక సరుకులు కొనుగోలు చేయలేకపోతున్నారని రాసుకొచ్చారు.కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్... పంచాయతీ కార్మికులు... మున్సిపాలిటీ కార్మికులు... ఆసుపత్రి సిబ్బంది... హాస్టల్ వర్కర్స్... గెస్ట్ లెక్చరర్స్... ప్రతీ శాఖలోనూ వేతనాల్లేక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారని పేర్కొన్నారు. కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి మిగతా 2లో

## కుల వృత్తులను ప్రోత్సహించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం



రాష్ట వ్యాప్తంగా కులవృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని రాష్ట రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

రాష్ట వ్యాప్తంగా కులవృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం వద్ద ఎంపీ రఘురామ్ రెడ్డి, రాష్ట ఫిషరీష్ చైర్మన్ సాయి, ఐటీసి చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి మిగతా 2లో

# ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు

అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు.ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని వ్యాఖ్యానించారు."ఎన్నికలు సమీపిస్తున్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడిపనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు" అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వంత రాష్ట్రం హరియాణాలో ఆప్ ఖాతా తెరవలేదు.హరియాణాలో భాజపా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనిస్తోంది. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్.. ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం భాజపాకు లాభించిందనే చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులయ్యాయి. చివరకు ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తారుమారయ్యాయి. ఇక త్వరలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.

## మోదీజీ.. యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నాం

ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.అంతర్జాతీయ నాయకులలో భారత ప్రధాని ముఖ్యమైన నాయకుడని ఓల్మెర్ట్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్– హమాస్‌ల సమస్యను పరిష్కరించేందుకు భారత్ నుంచి మద్దతు అవసరం. భారత్ అపారమైన, ముఖ్యమైన అత్యంత గౌరవనీయమైన దేశం. యుద్ధ ముగింపునకు ఆ దేశ నాయకత్వం మాకు, పాలస్తీనియన్లకు అత్యంత అవసరం ' అని ఆయన పేర్కొన్నారు.యుద్ధం ముగించాల్సిన సమయం వచ్చిందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. 'మేము హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశాం. గాజాలోని అనేక సొరంగాలను ధ్వంసం చేశాం. ఇజ్రాయెల్‌కు చెందినవారు ఎంతోమంది ఇప్పటికీ హమాస్ చేతిలో బందీలుగా ఉన్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి యుద్ధాన్ని ఆపవలసి వస్తే.. అది కచ్చితంగా చేయాలి' అని ఆయన వెల్లడించారు.గత ఏడాది అక్టోబరు 7న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,200 మంది మృత్యువాత పడగా.. 250 మంది బందీలుగా తీసుకెళ్లారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. వీటిలో 42 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందగా.. రెండు మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# ఇదీ చంద్రబాబు మార్క్ పాలన

చంద్రబాబు ప్రభుత్వం జీతాలు కూడా చెల్లించడం లేదని ఆయన విమర్శించారు. రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని... ఈ విషయాన్ని కుల మీడియా ఫ్రంట్ పేజీలో తాటికాయంత అక్షరాలతో రాసిందని అన్నారు. టీవీల్లో రోజంతా బ్రేకింగ్ న్యూస్ లు నడిచాయని చెప్పారు. జీవో విడుదలైనా... నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విజయసాయి దుయ్యబట్టారు. చంద్రబాబు కుతంత్రాలు అలాగే ఉంటాయని విమర్శించారు. సమగ్ర శిక్షణలో 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు 2 నెలలుగా జీతాలు లేవని అన్నారు. ప్రాణాలు రక్షించే 108, 104లో పని చేసే 6,500 మందికి జులై నుంచి నయా పైసా విదల్చలేదని చెప్పారు. వీరే కాదు అనేక డిపార్టుమెంట్లలో వేల మంది చిరుద్యోగుల జీవితాల్లో దసరా, దీపావళి పండుగలు వస్తున్నా... చిమ్మ చీకట్లు తొలగిపోలేదని అన్నారు. 'ఇదీ చంద్రబాబు మార్కు పాలన... దీన్ని మార్పు అనాలంట' అంటూ ఆయన ఎద్దేవా చేశారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సెటైరికల్ కామెంట్స్ చేశారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. సూపర్ సిక్స్ ఇస్తే ఏంటి? ఇవ్వకపోతే ఏంటి? మనకు కావాల్సింది రాష్ట్రాన్ని దోచుకోవడం అంటూ ఘాటు విమర్శలు చేశారు. కులం, మతం అంటూ అగ్గి రాజేసి అందులో చలి కాచుకోవాలి అంటూ కామెంట్స్ చేశారు.వైఎస్సార్‌సీపీ ట్విట్టర్ వేదికగా..చంద్రబాబు నైజం ... సూపర్ సిక్స్ ఇస్తే ఏమి, ఇవ్వకపోతే ఏమి నిత్యావసర వస్తువులు రేట్లు పెరిగితే మనకేంటి, పెరగకపోతే మనకేంటి టమాటా 100 అయితే మనకేంటి, 200 అయితే మనకేంటి... ఇసుక టన్ను 2000 అయితే మనకేం, 4000 అయితే మనకేంటి మరో 4 సంవత్సరాల తర్వాత ప్రజలకి దొంగహామీలిచ్చి, మభ్యపెట్టి, మోసగించి, ఓట్లు వేయించుకోవచ్చు! మనకి కావాల్సింది రాష్ట్రాన్ని దోచుకోవడం, కులం, మతం అంటూ అగ్గి రాజేసి అందులో చలి కాపుకోవడమే అంటూ విమర్శించారు.

## ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు

కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఐదారు రెట్లు అదనంగా ప్రయోజనం కల్పించామని చెప్పారు.పరిహారం పంపిణీపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టాభి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు వస్తే బాధితులకు గరిష్ఠంగా రూ.4వేల పరిహారం మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో నీటమునిగిన ఇళ్లకు రూ.25వేల సాయం అందించారని చెప్పారు. వరద బాధితులకు ఎంత ఖర్చయిందో చెబుతున్నామన్నారు. ఏమీ దాచుకోమని.. చివరి వరకు దేనికి ఎంత ఖర్చుచేశామో స్పష్టంగా వెల్లడిస్తామని చెప్పారు."సచివాలయ భవనాలకు రంగుల కోసం గతంలో జగన్ ప్రభుత్వం రూ.3వేల కోట్లు తగలేసింది. సర్వేరాళ్లపై జగన్ బొమ్మకు రూ.700 కోట్లు, రుషికొండ ప్యాలెస్ పేరుతో రూ.600 కోట్లు, సాక్షిలో ప్రకటనలకు రూ.500 కోట్లు ఖర్చు చేశారు. ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు. ఇలా రంగులు, ప్రచార పిచ్చికి రూ.4,800 కోట్లు తగలేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్ ఏనాడైనా పరామర్శించారా?వరద బాధితులకు రూ.కోటి ఇస్తానని సెప్టెంబర్ 4న ప్రకటించారు.. ఇప్పటి వరకూ దిక్కులేదు." అని పట్టాభి వ్యాఖ్యానించారు.

# తొలిసారి అసెంబ్లీకి

వినేశ్ ఫొగాట్ విజయం సాధించారు. సమీప బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై 6,015 ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొదటి ఆరు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత నుంచి ప్రతి రౌండ్‌లోనూ వినేశ్ ఫొగాట్ మెజార్టీ పెరుగుతూ వచ్చింది.ఆరో రౌండ్ ముగిసే సమయానికి వినేశ్ ఫొగాట్ 1,200 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. అయితే 7వ రౌండ్‌లోకి వచ్చేసరికి వినేశ్ ఫొగాట్ 38 ఓట్ల ఆధిక్యంలోకి వచ్చారు. ఆ తర్వాత ఆమె మెజార్టీ క్రమంగా పెరుగుతూ వచ్చింది. కాగా, జులానా అసెంబ్లీ స్థానంలో వినేశ్ ఫొగాట్ గెలవడం ఓ విశేషమైతే, ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ 19 ఏళ్ల తర్వాత చేజిక్కించుకోవడం మరో విశేషం. వినేశ్ ఫొగాట్ విజయం సాధించడంతో మరో రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు... ఇది కేవలం జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు, అలాగే మూడు నాలుగు పార్టీల మధ్య పోరు కాదని పేర్కొన్నారు. ఈ పోరు బలమైన అణిచివేతశక్తులతో జరిగిన పోరు అని పేర్కొన్నారు. ఈ పోరులో వినేశ్ ఫొగాట్ గెలిచిందని రాసుకొచ్చారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. క్షణక్షణం.. రౌండ్ రౌండ్ ఆధిక్యాలు తారుమారు అవుతుండటంతో తుది గెలుపు ఎవరిదో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది. చాలా చోట్ల బీజేపీ, కాంగ్రెస్ మధ్య నువ్వానేనా అన్నట్లు పోటీ కొనసాగుతోంది.తాజాగా భారత రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వినేశ్ ఫొగట్ హర్యానా ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా నియోజవర్గంలో తమ ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి యోగేష్ కుమార్‌పై 5763 ఓట్ల తేడాతో వినేశ్ పైచేయి సాధించారు. తొలి నుంచి లీడ్‌లో కొనసాగిన రెజ్లర్ వినేష్ ఫోగట్.. మధ్యలో వెనుకంజలోకి వెళ్లారు. ఆ తర్వాత మళ్లీ పుంజుకొని విజయాన్ని ఆమె ఖాతాలో వేసుకున్నారు.

### కుల వృత్తులను ప్రోత్సహించడమే

# ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. భారీ వరదల వల్ల మత్యకారులు తీవ్రంగా నష్ట పోయారని, మత్యకారులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తీరుస్తుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు. వరదల వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి త్వరలోనే ఇళ్లు ఇస్తామని స్పష్టం చేస్తూ అదే వేదిక నుంచి కూసుమంచి తహసీల్దార్ ను వరద బాధిత కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఏ విశ్వాసంతో అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమిచ్చారో అదే విశ్వాసంతో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మంత్రి పేర్కొన్నారు.ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంను గత పూర్వ వైభవం తెచ్చే విధంగా మంత్రి పొంగులేటి సహకారంతో కృషి చేస్తామన్నారు. కేంద్రంతో ఇటు రాష్ట్రంతో మాట్లాడి వరద తాకిడికి నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మత్స్యశాఖ చైర్మన్, ఫిషరీస్ అధికారులు, ఆర్డీవో,జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీ ఓ రామచంద్రరావు, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,నాయకులు బజ్జురు వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, చాట్ల పరుశరామ్, తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ బీజేపీకీ వ్యతిరేకంగా వచ్చినప్పటికి ఓట్ల లెక్కింపుతో హర్యానా రాష్ట్ర ప్రజల నిర్ణయం బహిర్గతమైంది.ఎవరూ ఉహించని విధంగా హర్యానలో బీజేపీ 50 కంటె ఎక్కువ స్థానాల్లో లీడ్‌లో కొనసాగుతుంది. ఇందులో ఇప్పటికే 38 స్థానాల్లో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో గతంలో కంటే ఈ సారి బీజేపీ మరో 11 స్థానాలు ఎక్కువ దక్కించుకుంది. ఈ విజయంపై ప్రధాని మోడీ స్పందించారు.హర్యానాలో 50 కంటే ఎక్కువ స్థానాలు సాధిస్తున్నందుకు.. పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా.. హర్యానా సీఎం నాయబ్‌సింగ్‌కి ఫోన్ చేసిన ప్రధాని మోడీ..సీఎం నాయబ్‌సింగ్‌కి అభినందనలు తెలిపారు. మరోపక్క జమ్మూ కాశ్మీర్ లో కూడా బీజేపీ ఎవరు ఉహించని విధంగా పుంజుకుంది. టీడీపీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లగా.. బీజేపీ గత ఎన్నికల్లో సాధించిన 25 సీట్ల కంటే ప్రస్తుతం.. మరో నాలుగు కలుపుకుని మొత్తం 29 స్థానాల్లో ముందంజలో కొనసాగుతుంది.

# తెలంగాణలో పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్!





అదే వ్యూహాన్ని తెలంగాణలో 2028 లో జరగనున్న ఎన్నికలలో అమలు చేయాలని, తద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవాలని కూటమి పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. ఒకానొక సందర్భంలో ఏపీ ఎన్నికల అనంతరం జనసేనాని పవన్ కళ్యాణ్ తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఏపీలోని కూటమి పోటీ చేస్తుందని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. బిజెపి అధిష్టానం సైతం వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎన్డీఏ కూటమి అధికారమే లక్ష్యంగా పక్కా ప్లాన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

2014లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడంతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టలేకపోయారు. ఫలితంగా 2014 ఎన్నికల్లో గెలిచిన 15 మంది ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా జారిపోయారు. మెజారిటీగా అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీలోకి చేరిపోయారు. దాంతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ దాదాపు కనుమరుగయింది. అక్కడ తెలుగుదేశం పార్టీ కేడర్ ఉన్నప్పటికిని పార్టీని బలోపేతం చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న ఎల్ రమణ కూడా పార్టీ రాయించారు ఆ తర్వాత బక్కిన నరసింహులు, కాసాని జ్ఞానేశ్వర్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరించారు. వారు కూడా చేజారి పోయారు. దాంతో పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న సందర్భంలో ఖమ్మంలో భారీ టిడిపి బహిరంగ సభ నిర్వహించారు. దాంతో మళ్లీ పార్టీకి పూర్వ వైభవం తెచ్చే ప్రయత్నం జరిగింది. ఆ ఆశ కూడా ఆవిరైపోయింది.

2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి లతో కూడిన కూటమి ఆంధ్రప్రదేశ్ లో తిరుగులేని విజయం సాధించింది. ఇదే కూటమి తెలంగాణలో కూడా 2028 ఎన్నికలలో బరిలోకి దిగనుంది. త్వరలో జరగబోయే హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఎన్నికల నుంచి కూటమి బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే టిడిపి అధినేత చంద్రబాబు పలు దఫాలు తెలంగాణ టిడిపి నేతలతో సమావేశం అయ్యారు. అక్కడ పార్టీని బలోపేతం చేసేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా త్వరలోనే తెలంగాణలో పర్యటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇదివరకే బిజెపి తెలంగాణలో క్రమంగా పుంజుకుంది.

### చంద్రబాబును కలిసిన పాత నేతలు

రాష్ట్ర విభజన అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపిని వీడి కీలక నేతలు ఇతర పార్టీలలో చేరిపోయారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం, అదే సందర్భంలో అదే కూటమి తెలంగాణలో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించడంతో పాత టిడిపి నేతలు ఒక్కొక్కరు చంద్రబాబు కు టచ్ లోకి వస్తున్నారు. తీగల కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, రెండు రోజుల క్రితం చంద్రబాబును కలిశారు. తీగల కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ నేత మల్లారెడ్డి తన కుటుంబంలో జరుగుతున్న వివాహ వేడుకకు ఆహ్వానించేందుకు వెళ్లాలని చెప్పుకొచ్చారు. రాజకీయపరమైన అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇతర పార్టీలలోకి వెళ్లి ఎలాంటి పదవులు లేని పాత టిడిపి నేతలు క్రమంగా చంద్రబాబుతో టచ్ లోకి వస్తున్నారు. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశం కనిపిస్తుండటంతో ఇతర పార్టీలలోని నేతలు కూడా కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.

# దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే

నానా తిప్పలు పడుతున్నారని రాసుకొచ్చారు.ఒకటో తేదీనే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటు పోయాయని నిలదీశారు. దసరా దగ్గరకు వచ్చినప్పటికీ సరుకులు కొనడానికి ఉద్యోగుల చేతిలో నయాపైసలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెడితే బతుకుబండి ఎలా నడుస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ 10 నెలల పాలనలో తెచ్చిన రూ.80 వేల కోట్ల అప్పులు ఎక్కడకు పోయాయో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిరుద్యోగులు, చిన్న జీతాల కార్మికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఆ రైతును నేను కూడా కలిశాను... అతనితో మాట్లాడాను... మరి నాపై కూడా కేసు పెడతారా డీజీపీ గారూ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అనవసరంగా గెలిచిందని, కేసీఆర్ గెలవాల్సిందని నల్గొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామానికి చెందిన రైతు మల్లయ్య అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను జర్నలిస్ట్ గౌతమ్ పోతగోని తన యూట్యూబ్ ఛానల్లో పోస్ట్ చేశాడు. దీంతో పోలీసులు ఆ జర్నలిస్ట్‌పై కేసు పెట్టారు.ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. అసలు ఈ వీడియోలో తప్పు ఏముందని డీజీపీని ప్రశ్నించారు. జర్నలిస్ట్ గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారని నిలదీశారు. నేను కూడా ముషంపల్లిలో రైతు మల్లయ్యను కలిశానని, అతనితో మాట్లాడానని వెల్లడించారు. అలాంటప్పుడు నాపై కూడా కేసు



పెడతారా? అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

### వీడియోలో ఏముంది?

కేసీఆర్ గెలిస్తేనే మాకు బుక్కెడు బువ్వ దొరుకుతుందని, లేకుంటే కంపలో పడి చచ్చిపోయినట్లేనని రైతు మల్లయ్య అన్నారు. కేసీఆర్ సార్ ఎక్కడ ఉన్నా రావాలన్నారు. ఇప్పుడు మాత్రం నీళ్లు లేక... కరెంట్ లేక వ్యవసాయం లేదని, దీంతో చావాలనిపిస్తోందన్నారు. ప్రస్తుత పాలనలో రైతుబంధు రావడం లేదన్నారు. కేసీఆర్ ఎక్కడున్నా రావాలని, ఆయనకే ఈసారి ఓటు వేస్తామన్నారు. మూసీ ప్రాజెక్టు మూ టల లెక్కలు చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి హస్తిన పర్యటనలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పేదల గూడు చెదరగొట్టేందుకు ఢిల్లీలో తన బాస్‌లతో మంతనాలు చేస్తున్నారని మండిపడ్డారు. పదినెలల పాలనలో 23మార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రాష్ట్రానికి తెచ్చిన నిధులు, చేసిన మేలు ఏమిటో చెప్పాలన్నారు. ఈ మేరకు సోమవారం కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యధిక పర్యాయాలు ఢిల్లీకి వెళ్లిన సీఎంగా రేవంత్ రికార్డు సృష్టిస్తున్నారని అన్నారు.సీటు కాపాడుకునేందుకే: అధిష్టానం మెప్పు కోసం తరచూ ఢిల్లీకి వెళుతున్న సీఎం రేవంత్ తన బాస్ లకు జై కొట్టి సీటును కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నాడని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ పాలనపై కాంగ్రెస్ అధిష్టానం సంతృప్తిగా లేనందునే పదేపదే ఢిల్లీకి పిలిచి ఆయనకు చివాట్లు పెడుతోందన్నారు. సీఎం ఢిల్లీ పర్యటన తీరు చూస్తే ఐదేళ్లలో ఆయన 125 మార్లు ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఢిల్లీకి గులాంగిరీ తప్పదని గతంలో తాము చెప్పిందే వాస్తవమవుతోం దన్నారు. నిధులు తెస్తానంటూ మోసగిస్తున్నాడు: కేంద్రంలోని పెద్దలను ఒప్పించి రాష్ట్రానికి నిధులు తెస్తానంటూ నమ్మబలుకుతున్న రేవంత్ ఇప్పటి వరకు రాష్ట్రానికి తెచ్చిన నిధుల లెక్క తేల్చాలన్నారు. కేంద్ర బడ్జెట్‌తోపాటు ఇటీవల వరద సాయంలో తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని చెప్పారు.

### కన్వీనర్ కోటాలో ఆ ర్యాంకులకు ఎంబీబీఎస్ సీట్లు రావడం

# చరిత్రలో ఇదే తొలిసారి.. ఆ ఘనత కేసీఆర్‌దే

నీట్‌లో 3 లక్షలకు పైగా ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. బీసీ ఏ కేటగిరిలో 3.35 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు, ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు, బీసీ బీలో 2.27 లక్షలు, బీసీ సీలో 3.14 లక్షలు, బీసీ డీలో 2.13 లక్షలు, బీసీ ఈలో 2.24 లక్షల ర్యాంకులు సాధించిన వారికి ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే మొదటిసారని తెలిపారు. కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.మారుమూల ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడం, తెలంగాణ బిడ్డలు డాక్టర్ కావాలనే కలను స్వరాష్ట్రంలోనే ఉండి సుసాధ్యం చేసుకోవాలని జిల్లాకు ఒక మెడికల్ కాలేజిని కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు. గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుంచి 34కు పెరిగాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 20 నుంచి 60కి చేరాయన్ని వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2850 నుంచి 8315లకు పెరిగిందని, ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవకాశాలు



గణనీయంగా పెరిగాయన్నారు."కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు. మూడు లక్షల పైగా ర్యాంకులు వచ్చిన తెలంగాణ విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయం. బీసీ–ఏ కేటగిరిలో 3.35 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు, బీసీ–బి లో 2.27 లక్షలు, బీసీ–సీ లో 3.14 లక్షలు, బీసీ–డి లో 2.13 లక్షలు, బీసీ–ఈ లో 2.24 లక్షల గరిష్ట ర్యాంకులు సాధించిన వారికి ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే మొదటిసారి.మారుమూల ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడం, తెలంగాణ బిడ్డలు డాక్టర్ కావాలనే కలను స్వరాష్ట్రంలోనే వుండి సుసాధ్యం చేసుకోవాలని కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేశారు. కేసీఆర్ పాలనలో గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుంచి 34కు పెరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 20 నుంచి 60కి చేరాయి.వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్ గా చేసిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. దీంతో తెలంగాణలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2850 నుంచి 8315లకు పెరిగి, ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవకాశాలు గణనీయంగా పెరిగాయి. వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రంలో పెరిగిన మెడికల్ సీట్లను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, తెలంగాణాలో ఉంటూ వైద్య విద్య చదివి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను." అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే



దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు.

### యునిసెఫ్ సహకారంతో...

కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు.తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలుపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు.

### ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే..

"ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మహా లక్ష్మి పథకం గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ లను లబ్ధిదారులకు అందజేత



మక్తల్ (గౌతమ్ న్యూస్): నియోజకవర్గం బోందల్ కుంట గ్రామం లో మహా లక్ష్మి పథకం గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ లను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ వాకిటి శ్రీహరి గారు.. ఇట్టి కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 34వ జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో రజత పతకం సాధించిన వారిని సన్మానించిన. బికెఆర్ ఫౌండేషన్



(గౌతమ్ న్యూస్): ఝార్ఖండ్ లో జరిగిన 34వ జాతీయ స్థాయిలో తెలంగాణ తరుపున ఖోఖో పోటీల్లో పాల్గొని రజత పతకం సాధించిన మక్తల్ నియోజకవర్గం మండలం ఉట్కూర్ ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన బి రాఘవేందర్ ను సన్మానించిన. బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి గారు, పాల్గొన్న గ్రామస్తులు ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ శివశంకర్ అజిత్ కుమార్ వెంకటేశ్వర్ రెడ్డి అశోక్ వేంకటప్ప గోపాల్ తదితరుల...

## ఈ రోజు గాంధీభవన్లో బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి విభాగాన్ని మరియు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అతరిటి చైర్మన్ శివసేన రెడ్డి గారిని కలిసిన నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





మక్తల్(గౌతమ్ న్యూస్): నియోజకవర్గం నర్వ మండలంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమస్యలపై , మండలంలోని సమస్యలపై , మరియు రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో కులగణన ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని , వినతి పత్రం ద్వారా వారికితెలియజేయడమైనది. ఇట్టి విషయంపై మంత్రివర్యులు మరియు శివసేన రెడ్డి గారు సానుకూలంగా స్పందిస్తూ పార్టీ పరంగా ఏ ఒక్కకార్యకర్తకు కూడా నష్టం జరగకూడదని ఎవరు అధైర్య పడవద్దని ఇంకా గ్రామస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్న మాదృష్టికితీసుకురావాలని మీ సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని హామీఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుల నీరజ్ అడ్వకేట్ Ex MPTC నర్వ టౌన్ ప్రెసిడెంట్ వావిల వెంకటేశ్వర్ రెడ్డి, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి,నర్వ సతీష్ గౌడ్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్ష్మణ్ గౌడ్, ఉందెకోడ్ ఏసు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్, కురుమూర్తి, ,రామలింగం, వంశీ,తుంగ బాలయ్య, పాల్గొన్నారు.



## సస్య శ్యామలంగా ఉండాలని భవానీల వేడుకోలు



గార్ల(గౌతమ్ న్యూస్): శ్రీ దేవి శరన్నవరాత్రులలో జగన్మాతను ఒక్కో రోజు, ఒక్కో దేవతగా పిలుస్తారు. స్థానిక మండల కేంద్రంలో ఏ వి ఆర్ ఫంక్షన్ రూట్ శివాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం దగ్గర బుధవారం భవానీ మాల దారులు, భక్తులు అమ్మవారికి వివిధ రకాల పూలతో, పంచామృతాలతో పూజలు చేసి పాడి పంటలు చక్కగా పండాలని, గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలతో సస్య శ్యామలంగా ఉండాలని భవానీ మాతను భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. తదుపరి ఏ,వి,ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భవానీ మాల దారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గ్రామ సమస్యలపై కేంద్ర హోం సహాయ శాఖ మంత్రిని
# కలిసిన కృష్ణకాంత్ యాదవ్




గంభీరావుపేట(గౌతమ్ న్యూస్): గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఇటీవల శిధిలవస్థలో ఉన్న హనుమాన్ దేవాలయ నిర్మాణం, అన్ని కులాల సంఘాల వారి భవన నిర్మాణాల గురించి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కృష్ణ కాంత్ యాదవ్ గ్రామ ప్రజలతో కలిసి కేంద్ర హోం సహాయ శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో కలిసి వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గ్రామ దేవాలయం విషయంలో సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణాలు వెంటనే చేపట్టే విధంగా త్వరలో ప్రొసిడింగ్ పత్రాలను అందిస్తానని తెలిపినట్లు కృష్ణ కాంత్ యాదవ్ తెలిపారు. కలిసిన వారిలో అన్ని కుల సంఘాల అధ్యక్షులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వనపర్తిలో సభ్యత్వానికి స్పందన!!
## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న బిజెపి సభ్యత్వం వనపర్తి జిల్లాల్లో ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ అన్నారు, బుధవారం వనపర్తి సమీపంలో గల లక్ష్మీ కృష్ణ



గార్డెన్ మినీ ఫంక్షన్ హాల్ లో జరిగిన బిజెపి సభ్యత్వ కార్యక్రమం సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ భారతీయ జనతా పార్టీ

# బిజెపి సభ్యత్వం ముమ్మరం




దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చరిస్మా ఇప్పటికీ చెక్కుచెదరకుండా కొనసాగుతుందని ఎందుకు నిదర్శనం హర్యానా ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం బిజెపి ప్రభుత్వానికి దేశ ప్రజలు నీరాజనం పలుకుతున్నారని ఆయన అన్నారు, బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషిచేసి సభ్యత్వలను పూర్తిచేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, ఉమ్మడి జిల్లాలో సభ్యత్వ కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం మూడో స్థానంలో ఉందని రాబోయే కొన్ని రోజుల్లో బిజెపి సభ్యత్వలను మరింత బలోపేతం చేసి మొదటి స్థానానికి తీసుకురావాలని ఆయన కార్యకర్తలను కోరారు, ప్రతి కార్యకర్త 100 సభ్యత్వలను చేయించాలని ఎక్కడ చూసినా గ్రామాలలో ప్రజలు ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యులు బిజెపిలో సభ్యత్వం తీసుకుంటున్నారని మున్నూరు రవీందర్ అన్నారు, అంతేకాక వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వరకు బిజెపి పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయడమే కాక స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి గెలపొందడం ఖాయమని అన్నారు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితుల అవుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజులలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం తధ్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి బిజెపి సభ్యత్వ జిల్లా కన్వీనర్ మాజీ జడ్పి చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి ఓబిసి మోర్చా నాయకులు శ్రీశైలం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ పెద్దిరాజు సీనియర్ బిజెపి నాయకులు బందారు కుమార్ స్వామి ,తదితర బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు


# ఆయుష్ లేని ఆయుష్మాన్ పథకం!!

## ఆరోగ్యశ్రీ కి అనారోగ్యం!!
## పేదోడికి అందని కార్పొరేట్ వైద్యం!!
## దోపిడీ చేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్స్!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అంధక మధ్యలోనే ప్రాణాలు గాలికి వదిలి పెడుతున్నారు, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊక దుంపుడు ఉపన్యాసాలు చేయడం తప్ప ఈ రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులు ధనవంతులకు నిలయాలుగా మారుతూ పేద ప్రజల ప్రాణాలకు శాపంగా తయారయ్యాయి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరికి కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2018 19 సంవత్సరంలో జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకం లో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించారు, ఈ పథకంలో 10 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకపోతుందని ప్రపంచంలో ఎక్కడలేని అతిపెద్ద ఆరోగ్య భీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర





మోడీ పదే పదే చెప్పిన ఈ రాష్ట్రంలో మాత్రం ఆయుష్మాన్ భారత్ పథకం ప్రజలకు దరి చేరడం లేదు, ఈ పథకంలో ఐదు లక్షల వరకు బీమా కల్పిస్తామని దీనివల్ల 50 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది అంతేకాక ఈ పథకం ద్వారా 1,5 లక్షలఆరోగ్య వెల్ నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందిస్తున్నామని దేశ జనాభాలో ఈ పథకం ద్వారా 40 శాతం మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని కేంద్ర ప్రభుత్వం వట్టి మాటలు చెబుతుంది, ఆయుష్మాన్ భారత్ లో (పి ఎం జె ఏ వై) పథకం కింద ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ లో పేర్లు నమోదు చేసుకొని ఉచితంగా వైద్య సేవలు పొందడమే కాక ఐదు లక్షల ఆరోగ్య బీమా పొందే అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతుంది (ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం) ప్రయోజనం లేకుండా పేద ప్రజలకు శాపంగా తయారయింది, అంతేకాక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తూ ఐదు లక్షల వరకు ఉచితంగా ప్రైవేట్ ఆస్పత్రిలో కార్పొరేట్ ఆస్పత్రులలో చికిత్సలు ఆపరేషన్లు చేస్తున్నామని ప్రకటించినప్పటికీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పేరుతో గతంలో ఉన్న ఐదు లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల కుప్పించి ఆరోగ్య శ్రీ పథకంలో మరో కొన్ని కొత్త చికిత్సలను 100 పరుస్తూ ఇందుకోసం 497 కోట్ల రూపాయలు నిధులను కూడా విడుదల చేసింది రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కొత్తగా 65 వ్యాధులను నమోదు చేసింది, గతంలో ఉన్న 1375 వ్యాధులలో మరో కొత్తగా 65 చేర్చడం వల్ల వీటి సంఖ్య 14 40 వ్యాధులకు ఆరోగ్యశ్రీలో వైద్య సేవలు అందుతున్నాయని చెప్పిన ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రిలో ప్రభుత్వం సూచించిన రోగాలకు వైద్య సేవలు సకాలంలో అందడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కేవలం ప్రభుత్వం మొక్కుబడిగా ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని చేపడుతుందని పేద ప్రజలకు ఎక్కడ కూడా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందడం లేదని రోగులు రోదనలు వినిపిస్తున్నాయి, ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా ప్రవర్తిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా దొందు దొందేనని ప్రజలు విమర్శిస్తున్నారు, ధనవంతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులకు



హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని కానీ తినడానికి తిండి లేని పేద ప్రజలకు కాయకష్టం చేసుకొని జీవిస్తున్న కూలీలకు మాత్రం కార్పొరేట్ సాయి వైద్యం అందరిని ద్రాక్షగా తయారైందని విమర్శలు వస్తున్నాయి, హైదరాబాదులోని అనేక కార్పొరేట్ ఆసుపత్రులలో ఆసుపత్రి యజమానులు ప్రభుత్వం కుమ్మక్కై కోట్ల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం పేరుతోన దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి, అంతేకాక దేశంలో కటిక దరిద్రంతో దీవిస్తున్న పేద ప్రజల గురించి కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఎందుకు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోసం ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఏర్పాటు చేయలేకపోయారని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఆరోగ్య శ్రీ పథకంలో




ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిపోక ఆసుపత్రి యజమానులు చికిత్సలు అర్ధాంతరంగా ముగించి రోగులను ఇంటికి పంపిస్తున్నారు, అసలైన వ్యాధులను ఆరోగ్యశ్రీ పథకం తో పాటు ఆయుష్మాన్ భారత్ పథకంలో చేర్చలేదని అందువల్లనే పేద ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందలేకపోతున్నాయని పలువురు అంటున్నారు, అత్యవసరమైన వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సలు అందించే విధంగా ప్రభుత్వం తక్షణమే మార్పులు చేర్పులు చేయాలని ప్రతి రోగానికి ఆరోగ్యశ్రీ వర్తించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, అంతేకాక కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం గురించి ఈ



తెలంగాణ ప్రజలకు ఇప్పటికీ తెలవకపోవడం బాధాకరం ఈ పథకం యొక్క ఉద్దేశాలు లక్ష్యాలు ఉపయోగాలు ప్రజలకు ఇప్పటికీ తేలువకపోవడం సిగ్గుచేటు అని పలువురు అంటున్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు ప్రతి రోగానికి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు మార్పులు చేర్పులు చేయాలని ఆసుపత్రి యజమానులకు నిధులను సకాలంలో విడుదల చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు,

# బిజెపి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం!!

## తెలంగాణలో అధికారమే లక్ష్యం!!
## బిజెపి జిల్లా సభ్యత్వ ఇన్చార్జి నరేందర్ రావు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా బిజెపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఇప్పటినుంచే ముమ్మరంగా చేపడుతున్నట్లు వనపర్తి జిల్లా బిజెపి సభ్యత్వ కార్యక్రమం ఇంచార్జ్ వేముల నరేందర్ రావు అన్నారు, బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మా చెక్కుచెదరకుండా కొనసాగుతుందని దేశ ప్రజల కోసం బిజెపి చేపట్టిన సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందుతున్నాయని అందువల్లనే ప్రజలు బిజెపి పార్టీలో చేరుటకు సభ్యత్వం స్వీకరిస్తున్నారని వనపర్తి జిల్లాలో సభ్యత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వరకు బిజెపి పార్టీని పటిష్టంగా బలోపేతం చేసి ఎన్నికల్లో తిరుగులేని సీట్లను సాధిస్తామని ఆయన అన్నారు, అంతేకాక గత పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం లో 63 ఓట్లు బిజెపి పార్టీకి వచ్చాయని అందులో బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ బిజెపి పార్టీలో చేరేందుకు కృషి చేస్తున్నామని అన్నారు, బిజెపి పార్టీని బలోపేతం చేయడమే కాకుండా గ్రామస్థాయిలో



పటిష్టంగా ప్రతి పోలింగ్ బూతులు 200 సభ్యత్వాలను చేపట్టడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నాడని ఆయన ఈ సందర్భంగా అన్నారు, 100 సభ్యత్వాలు చేసిన కార్యకర్తలను బూత్ స్థాయి నాయకులను బిజెపి గ్రామస్థాయి మండల స్థాయి నాయకులను సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు, బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గం అగ్రగామిగా నిలబెట్టడం ఖాయమని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అధికారంలో రావడం తధ్యమని అన్నారు, ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 11వేల సభ్యత్వాలు పూర్తి చేశామని మరికొన్ని రోజుల్లో 30 వేల వరకు పూర్తి చేయుటకు లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన అన్నారు, బిజెపి సభ్యత్వ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వస్పందన లభిస్తుందని ప్రతి కుటుంబంలో ఎంతమంది ఉన్నా బీజేపీలో సభ్యత్వం తీసుకుంటున్నారని మున్నూరు రవీందర్ తెలిపారు, బిజెపి శక్తిని గాలిని ఎవరు ఆపలేరని రాబోయేది బిజెపి రాజ్యమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు డి ,నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడు, జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు శ్రీశైలం, బండార్ కుమార్ స్వామి, మీడియా కన్వీనర్ పెద్దిరాజు, రామన్న గారి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు,



## అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన అరిగేలా రాజశేఖర్..





మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణంలోని శుభాష్ నగర్ మున్నూరుకాపు సంఘం మరియు యువజన సంఘం సమేక్య ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపార వేత్త అరిగేలా రాజశేఖర్ దుర్గ దేవి వద్ద కొబ్బరి కాయ కొట్టి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు, దుర్గాదేవి నవరాత్రుల్లో భక్తి శ్రద్ధలతో మాతను పూజిస్తే అమ్మవారి అనుగ్రం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్ల నరేష్, బొడ్ల గౌతం, రాజు, రమేష్, వార్డు ప్రజలు, దేవి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దివంచ గ్రామంలో..

## రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారి



గార్ల (గౌతమ్ న్యూస్): స్థానిక మండల పరిధి మద్యం గ్రామంలో వరి పంటలను పరిశీలించి తెగుళ్లపై తీసుకోవలసిన జాగ్రత్తలను వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచనలు చేసినారు. బుధవారం మండల పరిధి మద్ద గ్రామంలో వరి పంట క్షేత్రాన్ని ఆయన సందర్శించి, పురుగులు, తెగుళ్ళ పై నివారణ చర్యలను రైతులకు వివరించారు. ప్రస్తుతం వరి పైరుకు ఆకు ముడత, కాండం తొలిచే పురుగులు ఆశిస్తున్నాయని. వీటి నివారణకు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలను పాటించాలని ఆయన సూచించారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో మందులు పిచికారి చేయాలని ఆయన కోరారు. ఈ క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారి మేఘన అన్నదాతలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధపూజ

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు పాల్గొన్నారు.ఎస్పీ రోహిత్ రాజ్తో పాటు అడిషనల్ ఎస్పి టి.సాయిమనోహర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కే.ఎన్ రాజశేఖర్ ను అభినందించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్: హైదరాబాదులో సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసిన 114 వ "మన్ కి బాత్" లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేత అభినందించ బడిన కే.ఎన్ రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్, "ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ" బలరాం మాట్లాడుతూ మొక్కల రాజశేఖర్ కి ప్రధానమంత్రి మోడీ ప్రశంసించడం పట్ల యావత్ తెలంగాణ రాష్ట్రం, గర్వపడుతుందని ముఖ్యంగా సింగరేణి సంస్థకు మంచి పేరు తెచ్చిపెట్టిన సింగరేణి కార్మికుడు మొక్కల రాజశేఖర్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ మాజీ అధ్యక్షులు ఆకునూరి కనకరాజు, ఐఎన్టియుసి సీనియర్ నాయకులు ఎస్.కె. గౌస్ బాయ్ , అసిస్టెంట్ మేనేజర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగాలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన డీఎస్సీ 2024 ఫలితాలలో టేకులపల్లి మండలం ఎర్రాయి గూడెం గ్రామానికి చెందిన కుంజ వెంకయ్య, కుమార్తె కుంజ రమ్య, మరియు వారి కుమారుడు కుంజ రఘుకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు ఒకే కుటుంబంలో డీఎస్సీ అర్హత సాధించిన విద్యార్థులను కుటుంబ సభ్యులు, మరియు గ్రామస్తులు రాజకీయ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామంలో మిఠాయిలు పంచారు . ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో కష్టపడి చదివితే ఎంతటి ప్రభుత్వ ఉద్యోగమైన అర్హత సాధించవచ్చని , పట్టుదలతో చదవాలని ఈ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ మంచి ప్రణాళిక కలిగి పరీక్షల కొరకై ప్రిపేర్ కావాలని వారన్నారు చదువుల విషయంలో మా గిరిజన బిడ్డలకు మా వంతు సహకారాలు అందిస్తామని వారు తెలియజేశారు.

# మాదిగలకు సీఎం రేవంత్ రెడ్డి ద్రోహం !!

## కొళ్ళ శివ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి సర్కారుపై నిరసన ప్రదర్శన చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు ప్రదర్శన చేపట్టి నిరసన తెలిపారు, సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేశామని మొన్న ఆగష్టు 1 వ తేదీన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఈ తీర్పు ద్వారా ముప్పై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించిందని అన్నారు, అయితే ఈ తీర్పు వచ్చిన అర్థ గంటలోనే అసెంబ్లీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం,దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది, ఇప్పటికీ ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తాం అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామనిప్రకటించారు.కానీ ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా గత రెండు నెలలుగా విద్యారంగానికి సంబంధించి జరిగిన అన్ని కోర్సుల అడ్మిషన్లలో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. అలాగే మరో వైపు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను మరచిపోయి డీఎస్సీ ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,ఎంతో కాలం ఎస్సీ వర్గీకరణ కోసం వేచి చూసి , సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువస్తారని నమ్మకంతో ఈ డీఎస్సీ ఉద్యోగాల మీద ఎంతో ఆశ పెట్టుకొని ఎదురుచూసిన మాదిగ నిరుద్యోగులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ అవుతున్న 11 వేల టీచర్ నియామకాల్లో మాదిగలకు భారీ నష్టం జరుగుతున్నది. ఇవే కాదు డిసెంబర్ లోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా లక్ష ఉద్యోగాలు భర్తీ అయితే మాదిగ జాతికి తీరని నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు, ఇప్పటికే ఉద్యోగాలు లేక ఎంతో వెనుకబడిపోయాం.మాకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అన్యాయం చేయడం సరైంది కాదని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వేగవంతంగా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని ఆయన కోరారు. ఏ ఉద్యోగ నియామకాలైన ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తరువాతనే చేపట్టాలని కోరుతున్నామని అన్నారు, నిరసన ప్రదర్శన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులతో పాటు గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం లక్ష్మయ్య మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కన్వీనర్ గద్వాల కృష్ణ మాదిగ మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు బలరాం మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు గట్టు స్వామి మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కో కన్వీనర్ ప్రభాకర్ శెట్టి వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా కన్వీనర్ కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము చెన్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్నాయకులు శేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మన్యం మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు గౌరిపాక లక్ష్మణ్ మాదిగ ఘనపురం మండల అధ్యక్షులు పేరుమల రామకృష్ణ మాదిగ పానగల్ మండల అధ్యక్షులుపవన్ కళ్యాణ్ మాదిగ,గోపాల్ పేట మండల కన్వీనర్,బండారి విష్ణు మాదిగ ,విపనగండ్ల మండల కన్వీనర్,చెన్నయ్య మాదిగ అడ్డాకుల రాజు మాదిగ వనపర్తి మండల కన్వీనర్ ,పానుగంటి దినేష్ మాదిగ ,పెద్దమందడి మండల కన్వీనర్ ,అడ్డాకుల రాజేందర్ మాదిగ ,తాడిపర్తి గ్రామ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఎం ఎస్ ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్లు గా భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు

**మొత్తం 23 పతకాలుగెలుపొందిన అథ్లెట్లు : అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె మహిధర్.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో హన్మకొండ ,జవహర్లాల్ నెహ్రు స్టేడియం లో ఈ నెల 7 మరియు 8 వ తేదీలలో జరిగిన పదవ రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 30 మంది ఫల్గుని మొత్తం 23 పతకాలు గెలుపొందారు ఇందులో 7 బంగరు పతకాలు 10 రజిత పతకాలు 6 కాంశ్య పతకాలు అంతేకాక 53 పాయింట్లు తో ఓవరాల్ చంపియన్షిప్ సాధించి తెలంగాణ రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చాంపియన్లు గా ఉన్నారని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు . ఈ సందర్బముగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులును మరియు చీఫ్ కోచ్ పి .నాగేందర్ ,కోచ్ లు ఎం.నరేశ్ ,డి.మల్లికార్జునరావు ,జన్ను గిరిప్రసాద ,ఎం.కృష్ణ లను బద్రాద్రి కొత్తగుడెం జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,ప్రముఖ అథ్లెటిక్స్ కోచ్ ద్రోణాచార్య అవార్డ గ్రహిత నాగపురి రమేశ్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెశిడెంట్ గొట్టపు రాధాకృష్ణ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాజెందర్ ప్రసాద్ లు అభినందించారు .విజేతల వివరాలు భద్రచలం కు చెందిన ఎస్.కె .అమీన్ షాట్ పుట్ త్రో లో బంగారు పతకం మరియు జవెలిన్ త్రో లో కాంశ్య పతకం ,పాల్వంచకు చెందిన బి.సిద్ది వినయ ,హై జంపు లో బంగరు పతకం , కొత్తగుడెం కు చెందిన ఏ .వందన హెప్టాత్లోన్ లో బంగరు పతకం ఎం.పవన్ ,హై జంపు లో బంగారు పతకం ఎం.సంగీత త్రీ కిలోమీటర్ల రేస్ వాకింగ్ లో బంగరు పతకం ,భద్రచలం కు చెందిన టి .శ్రీ తేజ 200 మీటర్ల పరుగుపందెం లో బంగరు పతకం, ఎం.శ్రీ విద్య దొర 80 మీటర్ల హర్డిల్స్ లో బంగరు పతకం , పాల్వంచ కు చెందిన ర్ .అభినవ నాయక్ 200 మీటర్లు మరియు 110 మీటర్ల హర్డిల్స్ లో రెండు రజిత పతకాలు,బి .డీకేష్ సౌమిత్ 400 మీటర్ల హర్డిల్స్ లో మరియు 110 మీటర్ల హర్డిల్స్ రెండు రజిత పతకాలు కొత్తగుడెం కు చెందిన సిహెచ్.వేదశ్రీ ట్రైయాతలాన్ లో రజిత పతకం ,.ఎం .సిందు 400 మీటర్ల హర్డిల్స్ లో రజిత పతకం ,ఎం.ఇందు 1500 మీటర్లపరుగుపందెం లో రజిత పతకం , ఆర్.ప్రణయ నాయక్ 80 మీటర్లహర్డిల్స్ లో రజిత పతకం , పర్కాలగండి కి చందిన పి .వెంకటేస్వరరావు హై జంప్ లో రజిత పతకం , కాచనపల్లి కి చెందిన పి .కరుణ హై జంప్ లో రజిత పతకం , ఎం.టబు 800 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం మరియు 1500 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,పీ .ఉషారాణి 5 కిలోమీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,ఎం.అఖేల్ 1500 ,800 మీటర్ల పరుగుపందెం లో రెండు కాంశ్య పతకలు , బి.గణేశ హై జంపు లో కాంశ్య పతకం గెలుపొందేరని మహిధర్ తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇప్పిచ్చిన ఘనత ఎఐటియుసిదే

**యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి రుద్రంపూర్ కోల్డ్ హ్యాండ్లింగ్ ప్లాంట్(ఆర్ సి హెచ్ పి) లో అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి సురేందర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేయనైనది ఈ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి హాజరై కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై మాట్లాడడం జరిగింది దాంట్లో భాగంగా నే ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడు 5 వేల రూపాయలు లాభాల వాటా పొందుతున్నారంటే అది కేవలం ఏఐటీయూసీ కృషి ఫలితమే అన్నారు. ముఖ్యంగా కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు , యూనియన్ అధ్యక్షులు వెజ్ బోర్డు పర్మనెంట్ మెంబర్ వాసిరెడ్డి సీతారామయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్. ఐఆర్ఎస్ తో మాట్లాడి కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయలు ఇప్పించడం జరిగినది కావున కార్మికులు గమనించగలరు కాంట్రాక్ట్ కార్మికు ల సమస్యలపై పోరాటా లు చేసి ఎన్నో హక్కులను సాధించుకున్నాం అని కార్మికులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి జె.గట్టయ్య, ఆర్ సిహెచ్పి ఫిట్ బాధ్యులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వాకిటి...



మక్తల్(గౌతమ్ న్యూస్): నియోజకవర్గం నర్వ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ వాకిటి శ్రీహరి గారు.. అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నర్వ మండలానికి ఇప్పటి వరకు రైతు రుణ మాఫీ కింద 4824 మంది రైతులకు సుమారు 42 కోట్ల రూపాయల రుణ మాఫీ, మండల కేంద్రానికి జూనియర్ కళాశాల,గురుకుల పాఠశాల, విద్యార్థులకు క్రీడమైదానలకు 7 కోట్ల రూపాయలు, మండలంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్లు, బీటి రోడ్ల లకు సుమారు 15 కోట్ల రూపాయల నిధులను తేసుకరావడం జరిగిందని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నాయకులు పోలిస్ చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, చెన్నయ్య సాగర్, వివేక వర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి,రవి ,అయ్యపు రెడ్డి, సంజీవ్ రెడ్డి,మహేష్,తదితరులు పాల్గొన్నారు

## చెగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటితరానికి ఆదర్శం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**

**సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేగువేరా 57వ వర్ధంతి.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : చెగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటితరం నాయకులకు, కార్యకర్తలకు స్ఫూర్తి అని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. విప్లవవీరుడు చేగువేరా 57వ వర్ధంతిని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదం ప్రపంచానికి శత్రువు అని, దోపిడి లేని వ్యవస్థ రావాలని దానికి సాయుధ పోరాటమే మార్గమని విశ్వసించి స్వతంత్ర్య కాంక్ష నెరవేర్చుకున్న వ్యక్తి చెగువేరా అని కొనియాడారు. పోరాటానికి, చావుకు సరిహద్దు లేదని ఎప్పుడు మరణం సమీపించినా స్వాగతం పలుకుతామని చెప్పిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు, బానిస సంకెళ్లలో మగ్గుతున్న అనేక దేశాల్లో ప్రజలను సమీకరించి ఉద్యమాలను నాయకత్వం వహించారని, అనేక దేశాలకు స్వాతంత్ర్యం సాధించిపెట్టదన్నారు. ఆయన చూపిన బాటలోనే యువత నడిచి దేశం గర్వపడేలా ప్రజా ఉద్యమాలలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎఫ్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, నాయకులు, ఖయూమ్, యాకూబ్ పాషా, రసూల్, కొచ్చెర్ల జోసెఫ్, పుట్టి భాగ్యలక్ష్మి, అంకుస్, కిశోర్, సోమయ్య, బాజాజు రవి, కారం రమేష్, సుదర్శన్, వంశీ, ఖాసీం, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రామవరం ఆటో స్టాండ్ కనకదుర్గ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానాన్ని ప్రారంభించిన

**కొత్తగూడెం చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ,8వ వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజు ఆటో స్టాండ్ రామవరం మెయిన్ సెంటర్ ఏరియాలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అందరూ చల్లగా ఉంటామని ,దేశంలో ఉన్న ప్రజానీకానికి కూడు, గూడు ,విద్య, వైద్యం అందరికీ సమానంగా అందేటట్లు అమ్మ దయ ఉండాలని ప్రజలు కోరుకుంటారని, ప్రజలు భక్తి మార్గంలో పయనించినప్పుడు సమాజంలో అంతా మంచే జరుగుతుందని ఉన్నారు. యువత నేడు భక్తి మార్గంలో నడుస్తున్నారని , దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ముందుండి నడిపించడం వల్ల ప్రజల్లో ఐక్యమత్యం ఏర్పడుతుందని అన్నారు. . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బడుగు భాస్కర్,హరినాథ్ సూరి మినేని జనార్ధన్ గుగ్గిళ్ళ శ్రీనివాస్ కృష్ణ నరేందర్ హమీద్ చంద్రమోహన్ చప్పిడి కోటేశ్వరరావు పుల్లయ్య బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
గురువారం - 10 - అక్టోబర్ - 2024

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 59 వ బ్రహ్మోత్సవాలు



మక్తల్ (గౌతమ్ న్యూస్): స్థానిక బ్రాహ్మణ వాడిలో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 59 వ బ్రహ్మోత్సవాల భాగంగా ఈరోజు కృష్ణ అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. ఈరోజు ఆంజనేయ వాహనం నిర్వహించడం జరిగింది.



బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారికి ఈరోజు ఉదయం తులసి అర్చన, ఫల పంచామృత అభిషేకం సాయంత్రం.పల్లకి సేవ నిర్వహించి, తులాభారం, స్వస్తివాచన నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి, మఠం వాదిరాజ్, మఠం కృష్ణాచార్య వంశీ జోషి, కౌశిక్ దీక్షిత్, రాఘవేంద్ర చార్య, దీక్షిత్ వెంకటేశా చారి, కరణం గోవిందరావు కులకర్ణి,శ్రవణ్ ఆచారి,విజయేంద్ర చారి,వివిధ భగవత్ భక్తులు పాల్గొన్నారు





## జినల్ డిప్యూటీ డైరెక్టర్ ని

### మర్యాదపూర్వకంగా కలిసిన చేనేత సంఘం నాయకులు...



జోగులాంబ గద్వాల(గౌతమ్ న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో చేనేత జ్యువలరీ శాఖ సహాయ సంచాయి లోపల వారి కార్యాలయానికి విచ్చేసిన రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ చేనేత కార్మికుల సమక్షమున సన్మానించి జోగులాంబ గద్వాల జిల్లా చేనేత కార్మికుల సమస్యల పైన చర్చించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్ అమౌంట్ను త్వరగా కార్మికులకు అందించాలని కోరడం జరిగింది. అదేవిధంగా గతంలో చేనేత కార్మికులకు ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కూడా పునరుద్ధరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇల్లు పథకంలో చేనేత కార్మికులకు ప్రత్యేక హోదా కేటాయించాలని కోరడం జరిగింది. ఇందుకు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, చేనేత కార్మికుల యొక్క సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కార్మికులకు అందరికీ అందుబాటులో ఉండి కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్య ఏ.డి.వో. లు రాజేశ్వర్ రెడ్డి ప్రియాంక రాజోలి చేనేత కార్మిక సంఘం కార్యదర్శి దర్జీ వీరేష్ వీరన్న తదితరులు కార్మికులు పాల్గొనడం జరిగింది.

## జిల్లాలల్లో వివిధ పత్రికలు ఛానెల్ లో పనిచేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

### టిడబ్ల్యూజేఏ జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ అశోక్.





జనగామ ప్రతినిధి, అక్టోబర్ 09 (గౌతమ్ న్యూస్) :రాష్ట్ర ప్రభుత్వం పరంగా వచ్చే సంక్షేమ పథకాలలో జిల్లాలల్లో వివిధ పత్రికలు , ఛానెల్ లో పనిచేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ అశోక్ నాయక్ అన్నారు. రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వెంకట్ నాయక్ అదేనుసారం బుదవారం జిల్లా కేంద్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అశోక్ నాయక్ మాట్లాడుతూ...జనగామ జిల్లాల్లో పని చేస్తున్న ట్రైబల్ జర్నలిస్ట్ లకు ప్రభుత్వం పరంగా వచ్చే అన్ని సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని,అక్రీడేషన్ లేని ట్రైబల్ జర్నలిస్టులకు అక్రీడేషన్ ఇవ్వాలని ట్రైబల్ జర్నలిస్టు ల వివరాలను జనగామ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్ కి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు.

## దసరా పండుగ తర్వాత తెలంగాణలో కుల గణన..!!



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రాష్ట్రంలో సమగ్ర కులాల గణన ప్రక్రియను ప్రారంభించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దసరా తర్వాత ప్రక్రియ ప్రారంభించాలని, నెల రోజుల్లో కసరత్తు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కుల గణన నిర్వహణ షెడ్యూల్ను ప్రకటించేందుకు క్యాబినెట్ సబ్‌కమిటీతో ఈ వారంలో కీలక సమావేశం జరగనుంది. మరోవైపు మంగళవారం మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం బీసీల సామాజిక-ఆర్థిక సర్వే, బీసీ ఓటర్ల గణనను కూడా ప్రతిపాదించింది. హైకోర్టు నిర్దేశించిన డిసెంబరు 9 గడువును పూర్తి చేసేందుకు సత్వర చర్య అవసరమని ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నొక్కిచెప్పారు. డేటా చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌లకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. బీసీల రాజకీయ వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, ఇది రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడంలో దోహదపడుతుందని అధికారులు సూచించారు. వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో కులాల గణన షెడ్యూల్ ఖరారుపై కీలక సమావేశం జరిగింది. ఈ చర్చల్లో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లను నిర్ణయించే విస్తృత వ్యూహంలో కుల గణన భాగం. కసరత్తుకు అనుకూలంగా ప్రభుత్వం అసెంబ్లీ, రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానాలు చేసింది. పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశం కర్ణాటక, బీహార్, ఆంధ్రప్రదేశ్‌లలో నిర్వహించిన ఇలాంటి సర్వేల నుండి ఉత్తమ పద్ధతులను కవర్ చేసింది, ఈ రాష్ట్రాల్లో అత్యంత ప్రభావవంతమైన పద్ధతులను అవలంబించాలని నిర్ణయం తీసుకున్నారు. గణన ప్రక్రియ ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి డోర్-టు డోర్ కసరత్తుగా ఉంటుంది. సాధారణ పరిపాలన విభాగం , పంచాయితీ రాజ్ లేదా రెవెన్యూ - ఏ విభాగం ముందుంటుందో ప్రభుత్వం పరిశీలిస్తోంది. పారదర్శకంగా ఉండేలా ప్రక్రియ యొక్క పర్యవేక్షణను సీనియర్ ఐఎ ఏస్ అధికారి పర్యవేక్షిస్తారు. కుల గణన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు కూడా సహాయపడుతుందని భావిస్తున్నారు, ఈ సమస్యను ఇటీవల సుప్రీంకోర్టు సమర్థించింది. సేకరించిన డేటా ఈ వర్గీకరణకు, కమ్యూనిటీలలో సమాన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వ ప్రయత్నాలకు కీలకం. ఈ ప్రక్రియను సజావుగా, సమర్ధవంతంగా పూర్తి చేయడం యొక్క ప్రాముఖ్యతను ప్రభాకర్ నొక్కిచెప్పారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం...

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నాం.. అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ హయాంలోనే న్యాయం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి ..



ఆత్మకూర్ (గౌతమ్ న్యూస్): అన్ని వర్గాలు, పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు వెళుతున్నారని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామంలో, అలాగే ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయంలో 32 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 3,447 మంది లబ్దిదారులకు, రూపాయలు 500 గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు వెళ్తున్నారని అందులో భాగంగా రూపాయలు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని తీసుకువచ్చి రావడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు మండలంలో 4175 మంది రైతులకు రూపాయలు 36 కోట్ల రుణమాఫీ జరిగిందని అందరికీ రుణమాఫీ వర్తించే విధంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.





# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి!!

## వ్యాపారస్తులకు కాలనీ వాసులకు ఎస్సై జయన్న విజ్ఞప్తి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): దిన దినానికి విస్తరిస్తున్న వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రతి వార్డులలో ప్రతి కాలనీలలో






మరియు వ్యాపార సముదాయాలైన షాపింగ్ మాల్స్ కిరాణా షాప్ లో సూపర్ మార్కెట్లో ప్రతి చోట వ్యాపారస్తులు సిసి కెమెరాలు ఏర్పాటు



చేసుకోవాలని వనపర్తి పట్టణ ఎస్సై జయన్న వ్యాపారస్తులను కోరారు, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకొని శాంతి భద్రతలకు సహకరించాలని సిసి కెమెరాలు వల్ల ఎలాంటి నేరాలు ఘోరాలు దోపిడీలు దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలు, మహిళల వేధింపు ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా బయటపడుతుందని ఆయన ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో ని ఇటీవల వెలసిన పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ తో పాటు ఇతర వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు, సీసీ కెమెరాల వల్ల అనేక కరుడుగట్టిన





దొంగలను, రౌడీ షీటర్లను, అంతర్జాతీయ దొంగల ముఠా వంటి పెద్ద పెద్ద నేరాలు జరిగిన కూడా క్షణాలలో పట్టుకోవడం సులభంగా ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు గమనించి వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో ప్రధాన రహదారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని షాపింగ్ మాల్స్ ముందు వెనక సీసీ కెమెరాలను పెట్టుకోవాలని ఎస్ఐ జయన్న వ్యాపారస్తులను కాలనీవాసులను రాజకీయ పార్టీల నాయకులను విజ్ఞప్తి చేశారు, శాంతి భద్రతల పరిరక్షణమే పోలీసుల లక్ష్యమని రెండు కోసం నిరంతరం పోలీసులు శాంతిభద్రతల కోసం పరితపిస్తున్నప్పటికీ కొన్ని కొన్ని సంఘటనలు జరిగినప్పటికీ ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల దొంగల ఆచూకీ దొరకపోవడం జరుగుతుందని ఆయన అన్నారు, అందుకే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులు సహకరించాలని ఆయన సూచించారు,

# బహుజనుల రాజకీయ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరామ్ గారికి 18వ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన ధర్మ సమాజ్ పార్టీ

మక్తల్(గౌతమ్ న్యూస్): డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిజమైన వారసుడు, బహుజన రాజకీయ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం నేడు 18వ వర్ధంతి సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం





జరిగింది జిల్లా నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్ మాట్లాడుతూ ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు.కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు నడువు పార్లమెంటుకు,అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను వివరించి భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేసిన ఘనత కాన్సిరాం గారిది రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్. రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడుఅలాగే మక్తల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్దతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు.ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు.ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించిన ఘనత మానేవారు కన్సీరామ్ గారిది అని అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు దేవిడ్ మహారాజ్ ఈశ్వర్ కర్ని బాలరాజ్ దా"రామకృష్ణ ఆర్ఎంపి మక్తల్ నర్వ మండల్ నాయకులు గువ్వల శివరాజ్ అరుణ్ అంజి వెంకటేష్

## వరంగల్ డిపిఆర్ఓ ను కలిసిన ట్రైబల్ జర్నలిస్టులు



వరంగల్(గౌతమ్ న్యూస్): డిపిఆర్ ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కలిసి మంగళ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూవరంగల్ జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టుల వివరాలను జిల్లా పౌర సంబంధాల అధికారిని కలిసి జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ వివరాలను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం పరంగా వచ్చే సంక్షేమ పథకాలలో ట్రైబల్ జర్నలిస్టులకు ప్రాధాన్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ భూక్య సునీత,వరంగల్ జిల్లా అధ్యక్షులు జాటోతు యాకుబ్, గౌరవ అధ్యక్షులు దేవరాజు ఏకాంబరం,హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎస్సై,నరసింహ నాయక్ భూక్య శ్రావణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డిపిఆర్ఓ ను కలిసిన ట్రైబల్ జర్నలిస్టులు



హనుమకొండ(గౌతమ్ న్యూస్): డిపిఆర్ ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్, హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టుల వివరాలను జిల్లా పౌర సంబంధాల అధికారిని కలిసి జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ వివరాలను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం పరంగా వచ్చే సంక్షేమ పథకాలలో ట్రైబల్ జర్నలిస్టులకు ప్రాధాన్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ భూక్య సునీత,హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుగులోతు హుస్సేన్ నాయక్, ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు భూక్య శ్రావణ్ కుమార్ , బాదావత్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లైఫ్ అనాధ ఆశ్రమం ఉన్న చిన్నారులకు నూతన వస్త్రాలు అందించిన మనం స్వచ్ఛంద సంస్థ



వరంగల్(గౌతమ్ న్యూస్): మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ , దసరా పండగ పురస్కరించుకొని తిమ్మాపూర్ , లక్ష్మీపురంలో ఉన్న న్యూ లైఫ్ అనాధ శరణాలయంలోని పిల్లలకి నూతన వస్త్రాలు అందించడం జరిగింది. ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా న్యూ లైఫ్ అనాధ శరణాలయంలోని పిల్లలకి 15,000/- రూపాయల విలువగల నూతన వస్త్రాలు అందజేయడం జరిగిందని మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. సమాజం మనకేమిస్తుంది అని కాకుండా సమాజం కోసం మనం ఏం చేస్తున్నాము అని ఆలోచించాలని , సమాజానికి మనం మనకి ఉన్న దానిలో ఎంతో కొంత తిరిగి ఇవ్వాలని నిర్ణయించుకొని మనం స్వచ్ఛంద సంస్థ స్థాపించడం జరిగిందని తెలియజేశారు. తమ మిత్రులు సహాయ సహకారాలతోనే మనం స్వచ్ఛంద సంస్థ ఇప్పటి వరకు కొన్ని వందల మందికి సహాయం అందించగలిగిందని ఈ సందర్భంగా తమ మిత్ర బృందానికి మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ మిత్రబృందంతో గాని బంధుమిత్రులతో గానీ తోటి ఉద్యోగులు , తోటి వ్యాపారస్తులతో కానీ ఒక బృందంగా మారి నెలకి కొంచెం పొదుపుగా మార్చుకొని నేలకు ఒకసారి గాని పండగలప్పుడు ప్రత్యేక రోజులల్లో ఇలా సహాయం చేయగలిగితే ఎవరు ఒంటరి వారు కారని అందరికీ మనం ఉన్నామని భరోసా కలుగుతుంది ఆనందం మిగులుతుంది అని అన్నారు. న్యూ లైఫ్ సొసైటీ పిల్లలు స్వయంగా తయారు చేసిన ఆర్గానిక్ పిండి వంటలను తాము కొనుక్కోవడం జరిగిందని వాళ్లని ప్రోత్సహించడం తనకి ఆనందంగా ఉంది. ఎవరైనా సరే ఆర్గానిక్ పిండి వంటలు పచ్చళ్ళు పండ్లు కూరగాయలు కావాలనుకున్న ఇలా ఇక్కడికి వచ్చి కొనుక్కున్నట్లయితే వాళ్లని ప్రోత్సహించిన వారు అవుతారని కొనుక్కున్న వారికి ఆనందము ఆరోగ్యము పొందుతారని అన్నారు. ఇంత చిన్న వయసులోనే ఈ పిల్లలు ఎంతో రుచికరంగా తయారు చేస్తున్నారు భవిష్యత్తులో ఈ పిల్లలు ఏ రంగంలోనైన రాణించగలరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేంద్రప్రసాద్ , గోళ్ళ ప్రియాన్ష్ , రుద్రోజు నాగరాజు , మాధవి మాలతి అభిధనిష్ , కలికోట సుధీర్ , బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ మోకుల కోసం నిధులు మంజూరు పై మోకుదెబ్బ హర్షం



వరంగల్(గౌతమ్ న్యూస్): గీత కార్మికులకు ఇచ్చే కాటమయ్య రక్షణ కవచం కోసం బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తాడీ టాప్పర్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు 34 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షనీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం కమలాపురం గ్రామంలో పూజారి సారంగం గౌడ్ ఇటీవల తాటి చెట్టు ఎక్కి ప్రమాద వషాత్తు కింద పడటం జరిగింది. విషయం తెలిసిన మోకుదెబ్బ రమేష్ గౌడ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సారంగం గౌడ్ ను బుధవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నూతన కాటామయ్య రక్షణ కవచాలపై ప్రభుత్వ ట్రయినర్లచె శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గీత కార్మికులు కల్లు తీయడానికి తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారిన పడటం జరుగుతుందని, అలా ప్ర మాదాలు జరుగకుండా సేఫ్టీ మోకులు ఎలా వాడాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తొలి దశలో 10 వేల మందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచమ్ పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. ఇప్పటి వరకు ఐదు వేల మంది గీత కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కక్కో కిట్ కు 13 వేలు ఖర్చవుతుందని, వీటిని గీత కార్మికులకు కంపెనీ ట్రయినార్లచె శిక్షణ ఇచ్చాకే ఉచితంగా పంపిణీ చేస్తారాన్నారు. బీసీ కార్పొరేషన్ కు మొదటి, రెండో క్వార్టర్ కు ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించారు. తాటి చెట్టు పై నుంచి పడి గాయపడిన సారంగం గౌడ్ కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం నిధులు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా తాటి చెట్టు పై నుంచి పడి శాశ్వత వికలాంగులు, చనిపోయిన గీత కార్మికుల కు 10 లక్షలు, గాయపడిన వారికి 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా మోకుదెబ్బ గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, జక్కి రాములు గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, పూజారి రాజేష్ గౌడ్ తండ రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా సభ్యత్వ నమోదు

## బిజెపి రాష్ట్ర నాయకులు వేముల నరేందర్ రావు.



వనపర్తి,(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో వనపర్తి అసెంబ్లీ సభ్యత్వ సమన్వయకర్త మున్నూరు రవీందర్ అధ్యక్షతన నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు, సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి వేముల నరేందర్రావు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల నిర్మాణాత్మక బలం బిజెపి సొంతమని కార్యకర్తల కృషి కారణం చేత గుజరాత్, మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ గోవా రాష్ట్రాల మాదిరి హర్యానాలో కూడా బిజెపి పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించిందని, తెలంగాణ రాష్ట్రంలో గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి సాధించిన 77 లక్షల 45 వేల ఓట్లలో 75% మందిని బిజెపి సభ్యులుగా నమోదు చేయించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి 2029 ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు సమన్వయకర్త మున్నూరు రవీందర్, జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు చురుగ్గా సాగుతుందని, అసెంబ్లీ నియోజకవర్గానికి రాష్ట్ర పార్టీ నిర్దేశించిన 35వేల సభ్యత్వాలలో 15000 సభ్యత్వం పూర్తి అయిందని, ఈనెల 15 వరకు లక్ష్యం పూర్తి చేయాలని, 6 గ్యారంటీ ల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీలో హామీల అమలులో పూర్తిగా విఫలం చెందిందని, ఈ నెల 15 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసుకుని తదుపరి సంస్థ గత కమిటీల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమ కార్యాచరణ తీసుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా సభ్యత్వ కన్వీనర్ ఆర్.లోక్నాథ్ రెడ్డి ఓబిసి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి గౌని హేమారెడ్డి రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బోయల రామ్మోహన్ జిల్లా అధికార ప్రతినిధి - మీడియా ఇన్చార్జ్ పెద్దిరాజు మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కల్పన మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,రాజశేఖర్ గౌడ్,రవి నాయక్,ఎండీ.ఖాలీల్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్ మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ బుచ్చిబాబు గౌడ్ కావాలి తిరుపతయ్య తిరుపతిరెడ్డి,విష్ణువర్ధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సూగూరు రాము, మామిళ్ళపల్లి రాయన్న నవీన్ చారి వాకిటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ జర్నలిస్ట్ మిత్రులారా కదలండి...

- హక్కులు సాధించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కండి.
- టిడబ్ల్యూజేఏ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ట్రైబల్ ప్రభావిత జిల్లాలలో సమావేశాలు.
- ట్రైబల్ జర్నలిస్టులు సహకరిస్తే.. అన్ని జిల్లాల్లో పర్యటిస్తా..
- తేజావత్ రవి నాయక్ టిడబ్ల్యూజేఏ వ్యవస్థాపక సభ్యులు, మానుకోట జిల్లా అధ్యక్షులు



మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు మిత్రులారా మన హక్కులను సాధించుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) వ్యవస్థాపక సభ్యులు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ట్రైబల్ జర్నలిస్టు మిత్రులతో మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా తేజావత్ రవి నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు తమ సమస్యలను పోరాడి సాధించుకోవాలని సూచించారు.. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అంటే.. ఏదీ ఉండదు.. అడగనిదే అమ్మయిన అన్నం పెట్టదని విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. మన సమస్యల కోసం మనమే పోరాడాలి.. ఇకనైనా కదలండి.. రాష్ట్రవ్యాప్తంగా ట్రైబల్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం ఇప్పుదాం.. సమస్యలపై సంఘటితంగా పోరాడి మన ఐక్యతను చాటి చెబుదాం.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రైబల్ జర్నలిస్టులకు సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. చాలామంది గిరిజన ప్రజాప్రతినిధులు మనకు సహకరించడానికి ముందుకొస్తున్నారని తెలిపారు. మరో పక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ట్రైబల్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడానికి ట్రైబల్ జర్నలిస్టుల వివరాలను ఆయా జిల్లాల డిపిఆర్ఓ ల ద్వారా సేకరించిందని పేర్కొన్నారు.. ఇప్పుడిప్పుడే మీడియా వైపు అడుగులు వేస్తున్న ట్రైబల్ జర్నలిస్టులకు ఆర్థిక చేయూతను అందించాల్సిన అవసరం ఎంతో ఉన్నది ఈ విషయంపై ప్రభుత్వ పెద్దల దృష్టికి, తెలంగాణ ప్రెస్ అకాడమీ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీడీఏ, మాడ, ట్రై కార్లలో గిరిజనుల కోసం కేటాయించిన నిధులు మురుగుతున్నాయని వాటిని ట్రైబల్ జర్నలిస్టుల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.. ఇండ్లు ఇండ్ల స్థలాలతో పాటు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఐ టి డి ఏ ద్వారా షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేసేంతవరకు పోరాటం కొనసాగించాల్సి ఉందన్నారు.. టిడబ్ల్యూజేఏ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ట్రైబల్ ప్రభావిత జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.. మీరందరూ ముక్తకంఠంతో సహకరిస్తే అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని, ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.. రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి, ఆయా జిల్లాలకు సమాచారం అందిస్తామన్నారు.. ఆయా జిల్లాల బాధ్యులు వారి వారి జిల్లాల సమావేశాలకు సమయాన్ని ప్రతిపాదించాలని సూచించారు.

# 90 వేల మంది సిబ్బంది..

# నెల రోజులు కులగణనకు సర్కారు ఏర్పాట్లు..!!

## మంత్రి పొన్నం ఆధ్వర్యంలో సెక్రటేరియెట్లో కీలక భేటీ




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో కులగణనకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన గైడ్లైన్స్ ఇప్పటికే కసరత్తు పూర్తయింది. గణనకు నెలరోజులు పట్టే అవకాశముందని, 90 వేల మంది సిబ్బంది అవసరమని ఆఫీసర్లు ప్రాథమికంగా అంచనా వేశారు. సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ), పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల్లో ఏదో ఒక శాఖకు కులగణన బాధ్యతలు అప్పగించే అవకాశముందని భావిస్తున్నారు. సీఎంతో చర్చించాక రెండు, మూడు రోజుల్లో సీనియర్ మంత్రులతో జరిగే సమావేశంలో కుల గణన గైడ్లైన్స్ ఫైనల్ చేయనున్నట్టు తెలిసింది. కుల గణన తర్వాతే బీసీ రిజర్వేషన్లు పెంచి, పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టంచేసింది. ఈ మేరకు ఎంపీ ఎన్నికలకు ముందే కేబినెట్ తీర్మానం చేయడంతోపాటు కులగణన కోసం రూ.150 కోట్లకు సర్కారు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో కొత్త బీసీ కమిషన్ఏర్పాటు చేసిన ప్రభుత్వం, అంతకుముందే వివిధ రాష్ట్రాల్లో కులగణన జరిగిన తీరుపైఅధ్యయనం కూడా చేయించింది. దీనికితోడు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. అటు బీసీ సంఘాలు కూడా కుల గణనకు డిమాండ్చేస్తూ సర్కారుపై ఒత్తిడిపెడ్తున్నాయి. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్రంలో వర్గీకరణకు ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. ఎస్సీల్లోనూ ఉప కులాలవారీగా లెక్కలు తీయడం అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలోనే సర్కారు సాధ్యమైనంత త్వరగా కుల గణన చేయాలనే నిర్ణయానికి వచ్చింది.

### సీనియర్ ఐఏఎస్తో పర్యవేక్షణ..

కుల గణనను నెల రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందుకు 90 వేల మంది సిబ్బంది అవసరమని ఆఫీసర్లు అంచనా వేశారు. లెక్కలు పక్కాగా, పారదర్శకంగా ఉండేందుకు బీసీ సంక్షేమ శాఖకు సంబంధం లేకుండా జీఏడీ లేదా పంచాయతీ రాజ్ లేదంటే రెవెన్యూ శాఖల ఉద్యోగులతో గణన జరిపించే అంశాన్ని ప్రభుత్వం సీరియస్గా పరిశీలిస్తున్నది. ఈ కార్యక్రమాన్ని మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేకంగా సీనియర్ ఐఏఎస్ ను నియమించనున్నట్టు తెలుస్తున్నది. ఈ క్రమంలోనే మంగళవారం బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, మెంబర్లు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్, జయప్రకాశ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమై, వివిధ రాష్ట్రాల్లో కుల గణన జరిగిన తీరుతెన్నులు, రాష్ట్రంలో అనుసరించాల్సిన విధి విధానాలు, సిబ్బంది సమీకరణ, పర్యవేక్షణ, కులగణనకు పట్టే సమయంలాంటి అంశాలపై చర్చించారు. త్వరలో కులగణనపై సీనియర్ మంత్రులు సమావేశమై, గైడ్లైన్స్కు తుదిరూపం ఇవ్వాలని నిర్ణయించారు. సీఎం తో ఆమోద ముద్ర అనంతరం ఉత్తర్వులు ఇచ్చేలా తాజా సమావేశంలో రూట్మ్యాప్రెడీ చేశారు.


### ఎస్సీ వర్గీకరణపైనా సమావేశం..

ఎస్సీ వర్గీకరణ కు సుప్రీంకోర్టు గ్రీన్సిగ్నల్ఇచ్చిన విషయం తెలిసిందే. ఎస్సీ వర్గీకరణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవచ్చని కోర్టు స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మంత్రి ఉత్తమ్ చైర్మన్ గా మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు , ఎంపీ మల్లు రవితో కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇప్పటివరకు 4 సార్లు సమావేశమైంది. మంగళవారం సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ.. రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. మరో వైపు వర్గీకరణపై సలహాలు , సూచనలు ఇవ్వాలని సర్కారు ఇప్పటికే కోరగా, ఆన్లైన్, ఆఫ్లైన్లో దళిత సంఘాలు, మేధావులనుంచి సుమారు 1200 వినతులు వచ్చాయి. ఎస్సీల లెక్క తేలితే వర్గీకరణ ఈజీ అవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఇలా అటు బీసీల లెక్క తేలాలన్నా, ఇటు ఎస్సీల్లో ఉపకులాలవారీగా వివరాలు రావాలన్నా కులగణన చేపట్టం ఒక్కటే మార్గంగా కనిపిస్తున్నది. ఆ లెక్కల ప్రకారమే ఇకపై బడ్జెట్ లో ఆయా వర్గాలకు నిధులు కేటాయింపు, ఖర్చు ఉంటుందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

### ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానం..

వివిధ రాష్ట్రాల్లో కుల గణన నిర్వహణ తీరుపై గత బీసీ కమిషన్ అధ్యయనం చేసి, సీఎం రేవంత్రెడ్డికి రిపోర్ట్ అందజేసింది. ఇప్పటివరకూ కర్ణాటక, బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కుల గణన పూర్తి కాగా.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో శాఖ నిర్వహించడం విశేషం. కర్ణాటకలో బీసీ కమిషన్ సర్వే చేపట్టగా, బిహార్ లో జీఏడీ, ఏపీలో పంచాయతీరాజ్ సర్వే చేయడం విశేషం. ఆయా రాష్ట్రాల్లో ఆయా శాఖలు సర్వే చేసే క్రమంలో ఎదురైన సమస్యలు, పట్టిన సమయం, తుది ఫలితాలు ఎలా ఉన్నాయనేదానిపై మంగళవారం జరిగిన మీటింగ్లో చర్చించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్,మెంబర్లు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్, జయప్రకాశ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేశ్ కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, బీసీ కమిషనర్ బాల మాయాదేవి, లా సెక్రటరీ తిరుపతి తమ అభిప్రాయాలను మంత్రి పొన్నంతో పంచుకున్నారు. ఈ 3 రాష్ట్రాల్లోనూ డోర్ టు డోర్ సర్వే చేసినట్టు కమిషన్ రిపోర్ట్ లో పేర్కొనడం విశేషం. దీనిని పరిగణనలోకి తీసుకొని రాష్ట్రంలో కులగణనకు 90 వేల సిబ్బంది అవసరమని, నెలరోజుల టైం పడ్తుందని అంచనాకు వచ్చినట్టు సమాచారం.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం




తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం. జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్థం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం. ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభజిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది.

అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి. పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియంత్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. "మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం" అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉదారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది. రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973–74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపోయింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవేశపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరించుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి. మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభంలో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు. మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్సరంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శాతంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండాల్సింది. కాని ఇంతవరకూ ఆ పని ప్రారంభం కానేలేదు.). దీనిని పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచ తలసరి ఆదాయం ఒక శాతం చొప్పున మాత్రమే పెరుగుతున్నట్టు భావించాలి. ఐతే, ప్రపంచంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరుగుతున్నాయి. దానిని బట్టి ప్రపంచ జనాభాలో అత్యధిక మెజారిటీ ఆదాయాలలో పెరుగుదల లేకుండా స్తంభించిపోవడం కాని తరిగిపోవడం కాని జరుగుతోంది. దీనిని వివరించడానికి దిగువ విషయాన్ని ఉదహరిస్తాను. ప్రపంచ ఆదాయం మొత్తంలో సగభాగం కన్నా ఎక్కువ జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం ప్రజలు పొందుతున్నారు. వీరి ఆదాయాలు ఏటా కనీసం 2 శాతం చొప్పున పెరుగుతున్నాయనుకుంటే అప్పుడు తక్కిన 90 శాతం మంది ఆదాయాలూ ఏ పెరుగుదలా లేకుండా స్తంభించిపోయినట్టే కదా. అంటే నయా ఉదారవాదం చివరి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజానీకపు ఆదాయాలు పెరుగుదల లేకుండా స్తంభించిపోయేట్టు చేసిందని స్పష్టం అవుతోంది. ఇది పాత వలస పాలనా కాలాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పుడు కూడా ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజల నిజ ఆదాయాలు పెరగకపోగా తరిగిపోయాయి. ఇలా వృద్ధిరేటు మందగించడం అనేది కొద్ది కాలంపాటు మాత్రమే ఉండే తాత్కాలిక సమస్య అని, త్వరలోనే దీనిని అధిగమిస్తామని అనుకోలేం. ఈ పరిస్థితి నయా ఉదారవాద విధానాల పర్యవసానమే. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటు పెరగాలంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరగాలి. అంటే ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలంటే ప్రభుత్వం అందుకు వీలుగా వ్యయాన్ని పెంచాలి. ఆ పెరిగే వ్యయాన్ని ద్రవ్యలోటును పెంచడం ద్వారానో లేక సంపన్నుల మీద పన్నులను అదనంగా విధించడం ద్వారానో భరించాలి. కాని ఈ రెండిట్లో దేనినీ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అంగీకరించదు. ప్రభుత్వం ఆ యా దేశాలకు విడివిడిగా ఉంటుంది. కాని ద్రవ్య పెట్టుబడి అంతర్జాతీయ స్వభావాన్ని కలిగివుంది. అందుచేత ఏ దేశంలోనైనా తన ఆదేశాలకు భిన్నంగా జరిగితే వెంటనే ద్రవ్య పెట్టుబడి క్షణాల్లో ఆ దేశాన్ని వదిలిపెట్టి పోతుంది. అలా వెళ్ళిపోకుండా నిలుపు చేయాలంటే ఆ యా దేశాల ప్రభుత్వాలు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అడుగులకు మడుగులొత్తక తప్పదు. అందుచేత ప్రభుత్వ జోక్యం ద్వారా మార్కెట్‌లో డిమాండ్‌ను, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం అనేది ఈ నయా ఉదారవాద చట్రం లోపల జరగని పని. ఇక ఆ యా దేశాల ప్రభుత్వాలు జోక్యం చేసుకోగలిగేది ఒక్క ద్రవ్య విధానం ద్వారా మాత్రమే. ఇక్కడ కూడా ఒక దేశం తన వడ్డీ రేట్లను సంపన్న దేశాలలో అమలౌతున్న వడ్డీ రేట్లకన్నా మరీ తక్కువగా నిర్ణయించకూడదు. ముఖ్యంగా అమెరికా లోని వడ్డీ రేట్లతో పోల్చుకున్నప్పుడు తేడా ఎక్కువ ఉండకూడదు. ఒకవేళ వడ్డీ రేట్లను బాగా తగ్గించి ప్రజలకు ఎక్కువ ధనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఏ ప్రభుత్వం అయినా అనుకుంటే అప్పుడు ఆ స్వల్ప వడ్డీ రేట్లు ఆకర్షణీయంగా లేవంటూ ఇక్కడి బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి వేరే చోటికి తరలించుకు పోతుంది. ప్రస్తుతం తన ఇష్టం వచ్చినట్టు వడ్డీ రేట్లను పెంచడం గాని, తగ్గించడం గాని చేయగలిగే శక్తి అమెరికాకు మాత్రమే ఉంది. అక్కడ గనుక డిమాండ్‌ను పెంచడం కోసం వడ్డీ రేట్లను తగ్గిస్తే అప్పుడు తక్కిన దేశాలలో కూడా వడ్డీరేట్లను తగ్గించడానికి వీలౌతుంది. ఐతే, ప్రస్తుతం అమెరికాలో వడ్డీ రేట్లు దాదాపు సున్నా శాతానికి చేరుకున్నాయి. అయినా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం లేదు. దీర్ఘకాలంగా ఇలా వడ్డీరేట్లను అతి తక్కువగా కొనసాగించడంతో కార్పొరేట్లు తమ లాభాల మార్జిన్‌ను పెంచుకోడానికి సరుకుల ధరలను పెంచడం మొదలెట్టాయి. దానితో ద్రవ్యోల్బణం వేగం పుంజుకుంది. పాపం! కీన్స్! సోషలిస్టు విప్లవం రాకుండా పెట్టుబడిదారీ వ్యవస్థే దీర్ఘ కాలం కొనసాగాలని కలలు గన్నాడు. అందుకోసం ప్రభుత్వ జోక్యాన్ని ఒక పరిష్కారంగా సూచించాడు. కాని ఇప్పుడది సాధ్యమయ్యేది కాదని తేలిపోయింది. కీన్స్ కల పీడకలగా మిగిలిపోయింది. ప్రస్తుత నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ పరిస్థితి ఈ విషయాన్ని స్పష్టంగా చూపుతోంది.

# వ్యవసాయ ఉత్పత్తులా? కాలకూట విషాలా?

ఆహార భద్రత, పోషకాహారంపై 2011లో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఒక పరిశీలన ప్రారంభించింది. భారతదేశ జనాభాలో 74.1 శాతం మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందటం లేదని తేల్చింది. గత ఏడాది విడుదలైన ప్రపంచ ఆకలి సూచికలో భారత్ 111వ స్థానం (మొత్తం 125 దేశాల్లో)లో ఉంది. ఈ శతాబ్ది మధ్య నాటికి దేశ జనాభా 172 కోట్లకు చేరుకుంటుంది. ఇందుకు అనుగుణంగా తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, ఆహారధాన్యాలు, కూరగాయలు, పాల ఉత్పత్తి పెరగాలి. వాతావరణ మార్పులు సంభవిస్తే ఉత్పత్తిపై ప్రభావం ఉండొచ్చు. ఉదాహరణకు 2021లో 113 మిలియన్ టన్నుల గోధుమలు ఉత్పత్తి కాగా, 2022లో 107 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయ్యాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పంటల ఉత్పత్తి తగ్గిపోతే దాని ప్రభావం ఆకలిపై పడుతుంది. 2050 నాటికి ఆకలితో బాధపడే వారి సంఖ్య 11 నుంచి 20 శాతం వరకు పెరగవచ్చు. దేశంలో 2022 నుంచి తీవ్రమైన వడగాడ్పులు సర్వసాధారణమైపోయాయి. ఈ ఉష్ణోగ్రతకు కారణాలు నవీన నాగరికత పేరుతో ఎన్నో కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు, రసాయన పరిశ్రమలు, పురుగు మందుల కంపెనీలు. అలాగే స్వతంత్ర భారతావనిలో హరిత విప్లవం, క్షీర విప్లవం వల్ల వాతావరణ కాలుష్యంతో భూమి వేడెక్కడం ఆరంభమైంది. 1960లలో ఆరంభమైన హరిత విప్లవం ప్రజల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపింది.

ఆహార కొరత తీర్చాలంటే ఉత్పాదకత పెరగాలని ఎక్కడో మెక్సికోలో సంకరం చేసిన కొత్త వంగడాల్ని తీసుకొచ్చి పంజాబ్, హర్యానాలలో మన దేశవాళీ వంగడాలతో సంకరం చేసి కొత్త వంగడాల్ని తయారుచేసి ఉత్పాదకత ఎక్కువ వస్తుందని రైతులకు ఆశచూపి నూతన వంగడాలు వేయించారు. వాటికి మెల్లగా రసాయన ఎరువులు వాడించారు. ఈ వంగడాలకు రోగనిరోధక శక్తిలేక తెగుళ్ల వస్తే పురుగు మందులు చల్లించారు. ముందు రైతులు ఒప్పుకోకపోయినా తరువాత అలవాటు పడిపోయారు. దాంతో నిదానంగా అన్ని రాష్ట్రాలలో ఆహారధాన్యాలను సంకరం చేసి వాడించారు. ఆ విషపూరిత ఆహార పదార్థాలు తినడం వల్ల రోగగ్రస్త భారతావని తయారయింది. ప్రభుత్వాలు, పార్టీలు ఎన్ని మారినా ఈ రోజు వరకూ ఈ అనారోగ్యాలకు మూలకారణాలు పట్టించుకోవడం లేదు. భూమి విషపూరితమవుతూనే ఉంది. 147 మిలియన్ హెక్టార్ల భూమి ఇప్పటికే సారాన్ని కోల్పోయింది. వాతావరణ మార్పులు దీనికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. ఈ నేపథ్యంలో 2050 నాటికి వ్యవసాయ యోగ్యమైన భూమిలో సగం బీడుగా మారే ప్రమాదం పొంచి ఉంది. అంతిమంగా అది ఉత్పాదకత తగ్గడానికి దారితీస్తుంది. భూమిలో లవణాలు పేరుకుపోతున్నాయని, ఫలితంగా ఆహారభద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, దీంతో ఆర్థికాభివృద్ధి దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2012–14లో వేసిన ఓ అంచనా ప్రకారం భూమిలో లవణాలు పేరుకుపోవడంతో అప్పటికి 16.84 మిలియన్ టన్నుల వ్యవసాయోత్పత్తులకు నష్టం చేకూరింది. పులిమీద పుట్రలా జలవనరుల లభ్యత కూడా తగ్గిపోతోంది. హరిత విప్లవంతో రైతులు గోధుమ, వరి పండించడం వల్ల ఎక్కువ నీటి వాడకం జరుగుతోంది. దేశంలో లభ్యమవుతున్న భూగర్భ జలాల్లో 89 శాతం వ్యవసాయానికే ఖర్చు అవుతున్నాయి. జనాభా అవసరాలకు అనుగుణంగా వ్యవసాయోత్పత్తులు పెరగకపోతే మన ఎగుమతులు తగ్గించుకోవడంతో పాటు, నిత్యావసరాలను దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇది



మన విదేశీ వాణిజ్యంపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే మనం పప్పులు, వంటనూనెలు పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్నాం. ఓ అంచనా ప్రకారం జనాభా అవసరాలు తీర్చాలంటే 2030 నాటికి 311 మిలియన్ టన్నులు, 2050 నాటికి 350 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలను మన దేశం ఉత్పత్తి చేయాలి. అందుకోసం ఉత్పాదకతనైనా లేదా సాగుభూమినైనా పెంచాలి. భవిష్యత్తులో ఆకలి కేకలు నివారించేందుకు ప్రభుత్వాలు వాస్తవాలు గ్రహించాలి. 1980 తర్వాత దాదాపుగా ప్రకృతి వ్యవసాయం కనుమరుగైంది. రసాయనిక ఎరువులు, పురుగు మందులు, సంకరజాతి విత్తనాల వల్ల పండించిన పంటలు, కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు తినడం వల్ల దేశ జనాభాలో 80 శాతానికి మధుమేహం, కాలేయవ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు, కేన్సర్లు, ఇంకా అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నారు. వీటి బారి నుంచి బయటపడడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. దేశీ వంగడాల్ని మాత్రమే వాడేలా చూడాలి. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. ప్రకృతి వ్యవసాయం వల్ల భూమిలో పేరుకుపోయిన లవణాలు రెండు మూడేళ్లలో నిర్మూలించవచ్చు. అలాగే విషరహిత ఆహారాన్ని పండించడం ద్వారా ఆరోగ్యవంతమైన, బలమైన భారతావనిని తయారు చేయవచ్చు. అందుకే రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టి ఆరోగ్యానికి మార్గదర్శకులు కావాలి.



# నీతిగల్ల రైతులు.. నీతిమాలిన ప్రభుత్వం

"అమాయకుల విశ్వాసమే మోసగాళ్లకు పెట్టుబడి" అని ఒక అమెరికన్ తత్వవేత్త చెప్పినదాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాగా వంటబట్టించుకున్నాడు. రోగి కోరింది పెరుగన్నమే, వైద్యుడు కోరిందీ పెరుగన్నమే అన్నట్టు ప్రజలు మా చేత మోసపోవాలనుకుంటారు. మేము ప్రజల్ని మోసగిస్తుంటాం. అనే ఫిలాసఫీని ఆయన గతంలో మీడియా సాక్షిగా ప్రకటించాడు. ప్రస్తుతం అదే అమలు చేస్తున్నాడు. సందర్భం ఏదైనా దబాయింపుల, బుకాయింపుల, అబద్ధాల అల్లికతో రేవంత్‌రెడ్డి ఉపన్యాసాలు కొనసాగుతున్నాయి. అబద్ధమే ప్రధానంగా, మోసమే విధానంగా పది నెలల సోకాల్డ్ ప్రజాపాలన వర్ధిల్లుతున్నది. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతైనా, కాకా వెంకటస్వామి జయంతైనా ముఖ్యమంత్రి ఉపన్యాసం ఎప్పుడూ అబద్ధాల చుట్టూ తిరిగే కథే. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరమే కూలిందని ఒక అబద్ధం. 94వేల కోట్ల ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని రెండో అబద్ధం. రాష్ట్రంలోని రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ జరిగిందని ముచ్చటగా మూడో అబద్ధం. రైతు రుణమాఫీ జరిగిపోయిందనే అబద్ధాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదే పదే పునరావృతం చేస్తున్నాడు. ఈ అబద్ధాలు విని వినీ ప్రజలకు అలుపొస్తున్నది కానీ, చెప్పడానికి ముఖ్యమంత్రికి మాత్రం అలుపు రావడం లేదు. అబద్ధాల పునాది మీద ఏర్పడి, అబద్ధాల తోనే మనుగడ కొనసాగిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది ప్రజా వేదికలపై ఒకమాట, ప్రతిపక్షంతో ఇంకొక మాట, ప్రధాన మంత్రితో వేరొకమాట. రుణమాఫీ పూర్తిగా జరిగిపోయిందని ప్రతిపక్షాన్ని సవాల్ చేస్తాడు. సాంకేతిక కారణాలతో కొంతమందికి జరగలేదని, కలెక్టర్‌ను కలుస్తే పరిష్కారం చేసుకోవచ్చని రైతులతో చెబుతాడు. రెండు లక్షల లోపు ఉన్న రుణాలన్నీ మాఫీ చేశామని, రెండు లక్షల పైనున్నవి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అంటూ 42లక్షల్లో మరో 20లక్షల మందికి కానేలేదని ప్రధానమంత్రికి ఉత్తరం రాస్తాడు. అసలు విషయం ఏమిటంటే ఈ మూడూ అబద్ధాలే. సమాచార హక్కు చట్టం కింద నేను ఎస్‌బిఐ ద్వారా సేకరించిన సమాచారాన్ని అనుసరించి, రెండు లక్షల లోపు రుణమున్న రైతుల్లో 50శాతం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నది అసలు వాస్తవం. మిగతా బ్యాంకుల్లోనూ దగ్గర దగ్గరగా ఇదే పరిస్థితి. దీన్ని బట్టి తెలుస్తున్నది ఏమిటంటే ఊసరవెల్లి రంగులు మార్చిన దానికన్నా వేగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు మార్చగలడన్నది అసలు నిజం. కాంగ్రెస్ కారుమబ్బులు కమ్ముకున్న తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణ వెలవెలబోతున్నది. రైతన్న నెత్తిన రుణభారం దిగలేదు. పంటకు పెట్టుబడి సాయం అందలేదు. 500 రూపాయల బోనస్ ఎండమావేనని తేలిపోయింది. పదేళ్ల పండుగోలె సాగిన వ్యవసాయం ఈ పది నెలల్లో పట్టుతప్పిపోయింది. ఇది కేవలం రాజకీయం వైఫల్యం మాత్రమే కాదు. ఇది నైతిక వైఫల్యం. ఇది విశ్వాసఘాతుకం. ఇందిరమ్మ రాజ్యం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటదనే రైతుల విశ్వాసం ముక్కలు చెక్కలైంది. దేవుడి మీద ఒట్టు పెట్టి మరీ మోసం చేస్తారని రైతులు కలలో కూడా ఊహించలేదు. ఆగస్టు 15 నాడు జాతీయ పతాకంతో పాటు తమ గుండెల్లో సంతోషాల పతాకం ఎగురుతుందని ఆశించారు. దేశానికి విముక్తి లభించిన రోజున, తమకు రుణ విముక్తి లభిస్తుందని సంబురపడ్డారు. కానీ, రైతన్నలు పెట్టుకున్న నమ్మకం మీద కాంగ్రెస్ ప్రభుత్వం దోసెడు మన్ను బోసింది. నమ్మక ద్రోహం చేసి అన్నదాతల ఆత్మగౌరవం మీద దాడి చేసింది. తీరని రుణ భారంకన్నా నమ్మి మోసపోయామన్న బాధనే తెలంగాణ రైతుల గుండెలను ఎక్కువ మెలిపెడుతున్నది. క్షేత్రస్థాయిలో వాస్తవం ఇట్లుంటే ముఖ్యమంత్రి మాత్రం అలవోకగా అబద్ధం మీద అబద్ధం చెబుతూ పోతున్నాడు. రైతుల గుండెల్లో గునపాలు దించుతున్నాడు. ఆ గాయాల మీద కారం చల్లుతూనే ఉన్నాడు. ఆగస్టు 15నాడు ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ జరిగిపోయిందన్నాడు. అక్కడితో ఊరుకోకుండా నన్ను రాజీనామా చెయ్యమన్నాడు. చెయ్యిలేకపోతే ఏట్లో దుంకి చావమన్నాడు. ఇంకా చెప్పరాని మాటలెన్నో ప్రయోగిస్తూ, తనదైన దౌర్భాగ్య భాషలో సవాళ్లు విసిరాడు. ముఖ్యమంత్రి ప్రకటనలోని డొల్లతనం తెల్లవారి నుంచే బయటపడటం మొదలైంది. అనేకమంది రైతులు తమకు రుణమాఫీ జరగలేదని బ్యాంకుల వద్దకు, అధికారుల వద్దకు వచ్చి ఆందోళన చేయడం మొదలైంది. అప్పుడు ముఖ్యమంత్రి సన్నాయి నొక్కులు నొక్కుతూ– సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి జరుగకపోవచ్చు, 20 రోజుల్లో ఆ కారణాలు పరిష్కరిస్తామన్నాడు. తన అమ్ములపొది లోంచి మరో అబద్ధాన్ని అస్త్రంగా విసిరాడు. కాలం గడుస్తున్నా కొద్దీ రుణమాఫీ జరగలేదనే వాస్తవం బలంగా ముందుకు వస్తున్నది. ఎవరు ఏట్లో దూకాలో, ఎవరు రాజీనామా చేయాలో ప్రజల ముందు స్పష్టంగా తేలిపోయింది. అయినా ముఖ్యమంత్రి బుకాయింపులు మానలేదు. ఇదిట్ల ఉంటే వ్యవసాయ శాఖ మంత్రి రుణమాఫీ పాక్షికంగా జరిగిందని స్వయంగా ఒప్పుకున్నాడు. ఈ మధ్యనే చేసిన తాజా ప్రకటనలో రాష్ట్రంలో ఇంకా 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరగలేదని కుండబద్దలు కొట్టినట్లు ప్రకటించాడు. అయినా మనిషి మారలేదు అన్నట్లు ముఖ్యమంత్రి తీరు మారలేదు. రెండు లక్షల లోపు ఉన్న రుణాలు మాఫీ చేశామని ముఖ్యమంత్రి డంకా భజాయించి మరీ చెబుతున్నాడు. వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఏ జిల్లాకు పోయినా, ఏ నియోజకవర్గానికి పోయినా రైతన్నలు ఎదురొచ్చి రెండు లక్షల లోపే ఉన్నప్పటికీ తమకు రుణం మాఫీ కాలేదని మొరపెట్టుకుంటున్నారు. కట్టలకొద్దీ దరఖాస్తు పత్రాలు మా చేతుల్లో పెడుతున్నారు. ఒక్కో రైతుది ఒక్కో కథ. రుణం తీరని వ్యథ. ఒకరికి రేషన్ కార్డు లేదని, ఒకరికి ఆధార్ కార్డు లేదని, ఒకరికి పెళ్లి కాలేదని, చనిపోయిన భర్తకో భార్యకో ఆధార్ కార్డు లేదని ఇలా సుమారు 31 కారణాల వల్ల లక్షలాది మంది రైతులకు రుణమాఫీ జరగలేదనే సత్యం స్ఫటిక సదృశంగా కళ్ల ముందు కనిపిస్తున్నది. ఏ ఊరికి పోయినా, రైతన్నల దుఃఖమే వినిపిస్తున్నది. బోడిగుండుకు మోకాలుకు ముడేసినట్లు రుణమాఫీని రేషన్ కార్డుతో ముడి పెట్టారు. ఈ నిబంధన కుటుంబ కలహాలకు దారి తీస్తున్నది. మేడ్చల్ సురేందర్ రెడ్డి, మహబూబాబాద్ రవి ఆత్మహత్యలకు కారణమైంది. ఇవి ముమ్మాటికీ ముఖ్యమంత్రి తన అబద్ధాలతో చేసిన హత్యలు. అబద్ధాలాడటం ముఖ్యమంత్రికి సౌకర్యంగానే ఉంది. అయితే పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం అన్నట్లు ముఖ్యమంత్రి అబద్ధాలు రైతుల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. ముఖ్యమంత్రికి బాకాలు ఊదే మీడియాలో అబద్ధాలు పతాక శీర్షికలు కావొచ్చు, కానీ అవి రైతుల కన్నీరు తుడవలేవు కదా, రైతుల అనుభవాలను ఏమార్చలేవు కదా. రెండు లక్షల లోపే రుణం ఉన్నప్పటికీ మాఫీ కాని రైతుల వివరాలు ప్రభుత్వం ముందుంచడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉంది. స్వీకరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందా? సత్యం, సమర్థత లేని ప్రభుత్వం నుంచి రైతుల జీవితాల పట్ల బాధ్యతను ఆశించలేం. కాంగ్రెస్ రుణమాఫీ కథ దీనికి నిదర్శనంగా నిలుస్తున్నది. రెండు లక్షల లోపు రుణమున్న రైతులది ఒక కథ అయితే, 2 లక్షల పైన రుణమున్న రైతులది మరో వ్యథ. రెండు లక్షల పైనున్న మొత్తాన్ని కట్టిన మరుక్షణమే మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటిస్తే, అందుకు భిన్నంగా మీరు పై మొత్తం కట్టినా మేము రెండు లక్షలు ఇప్పుడే మాఫీ చేయలేమని, తొందరపడి కట్టొద్దని వ్యవసాయ మంత్రి ప్రకటిస్తాడు. రైతులు ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మొద్దో అర్థం కాని అయోమయం. పాపం ముఖ్యమంత్రి మాటలు నమ్మిన రైతులు నిండా మునిగారు. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు బ్యాంకు రుణం తీరకపోగా, కొత్త అప్పు మీద పడ్డది. రెండు, మూడు రూపాయల మిత్తికి అప్పు తెచ్చుకొని 2లక్షల రుణం పైనున్న మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించారు. నీతి గల రైతులు చెల్లించారు కానీ, నీతి మాలిన ప్రభుత్వం రుణమాఫీ చేయలేదు. ఇటీవల తొర్రూరులో జరిగిన రైతు ధర్నాలో నేను ప్రసంగిస్తూ ఈ ప్రస్తావన తెచ్చినప్పుడు కొంతమంది రైతులు నా దగ్గరకు వచ్చి తాము రెండు లక్షలకు పైనున్న మొత్తం చెల్లించామని, బ్యాంకు రసీదులు చూపించారు. అయినా తమకు రుణం మాఫీ కాలేదని కన్నీటి పర్యంతమయ్యారు. మీడియా వేదికగా బహిరంగ చర్చకు ముఖ్యమంత్రి సిద్ధమా? నేను సిద్ధంగా ఉన్నాను. రైతుల కన్నీటితో తడిసిన కాగితాల కట్టలు పట్టుకొని నేనొస్తాను. వారు తమ నెత్తిన మోస్తున్న రుణభారం వివరాలను ముఖ్యమంత్రి ముందుంచుతాను. అవి అబద్ధమైతే ప్రజలు వేసే ఏ శిక్షకైనా నేను సిద్ధం. ఒకవేళ ముఖ్యమంత్రి చెబుతున్నదే అబద్ధమని తేలితే ఆయన ఏం చేస్తారు? తాను ఇన్నాళ్లూ రైతుల ఉసురు పోసుకున్నందుకు క్షమాపణలు వేడుకుంటారా? దసరా లోగా సంపూర్ణ రుణమాఫీ చేసి, వారు చెబుతున్న లెక్కల ప్రకారమే సుమారు 22 లక్షల మంది రైతులకు నిజమైన దసరాను జరుపుకునే అవకాశం కలిగిస్తారా? లేక అబద్ధాల పరంపరనే నమ్ముకుంటారా? తేల్చాల్సింది వారే. నిజం చెప్పులు తొడుక్కునే లోపు, అబద్ధం ప్రపంచాన్ని చుట్టివస్తుందనే నానుడిని ముఖ్యమంత్రి నమ్మి ఉండవచ్చు. అబద్ధాలకు వేగమెక్కువైతే సత్యానికి బలమెక్కువ అని ముఖ్యమంత్రి గ్రహించాలి. అబద్ధాలు ఎక్కువ కాలం నిలబడవు. సత్యాలు ఎంత మలిపేసినా మలిగిపోవు. చెరిపేసినా చెరిగిపోవు. నిజం అనే విత్తనం భూమిని చీల్చుకొని మొలకెత్తుతుంది. రైతుల గుండెల్లో ఆవేశం నాటుకుంటుంది. అన్నదాతల ఆగ్రహం మీ ప్రభుత్వాన్ని చుట్టుముట్టినప్పుడు మీ అబద్ధాల కవచాలు పటాపంచలైపోతాయి.

